



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

మంగళవారం, 30 సెప్టెంబర్ 2025

పేజీలు 16


## గ్లోబల్ , ఇంటర్నేషనల్

# మాయలో యువత

- అనంతపురంలో విచ్చలవిడిగా ఐఫోన్ 16,17, సెకండ్ హ్యాండ్ విక్రయాలు గ్లోబల్ పేరుతో విదేశీ ఫోన్లు!! అమ్మకాలు!!
- జీఎస్టీలు కట్టకుండా జీరో బిజినెస్ లు. పుట్టగొడుగుల సెకండ్ హ్యాండ్ ఫోన్లను విక్రయించే షాపులు!!
- స్వదేశీ ఫోన్లకి విదేశీ ఫోన్ లకి సుమారుగా లక్షకు 20,000 తేడా!!
- నిద్రమత్తులో,కమర్షియల్ టాక్స్ అధికారులు!!
- పోలీసులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తూ ఉండడంతో అనంతలో కోట్ల రూపాయల అవినీతి.!!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురంలో ఇప్పుడున్న యువత ఆధునిక,డిజిటల్ , ఫోన్ లను, అత్యధికము గా వాడుతూ వేగంగా ముందుకు దూసుకెళు తున్నారు. అందులో భాగంగా ఐఫోన్16. విక్రయాలు అనంతపురంలో జోరు అందుకు న్నాయి. ఒక్క అనంతపురంలోనే, వేల ఫోన్లు విక్రయాలు సాగించినట్లు సమాచారం. గతంలో సెకండ్ హ్యాండింగ్ ఫోన్లు విక్రయాలు చేస్తున్న వారిపై పోలీసుల గట్టిగా ఏర్పాటు చేసి వారిని,కట్టడి చేశారు. ఇప్పుడు విచ్చలవిడిగా ఐఫోన్ విక్రయాలను సెకండ్ హ్యాండ్ ఫోన్లను గ్లోబల్ పేరుతో స్వదేశీ విదేశీ పేర్లతో అమ్మకాలు సాగిస్తూ లక్షల లక్షలు సంపాదిస్తున్నారు కమల నగర్ లో ఉన్న సెకండ్ హ్యాండ్ ఫోన్లు విక్రయం చేసే వ్యాపారులు. కమర్షియల్ టాక్స్ అధికారులు విదేశీ ఫోన్లను ఇక్కడ భారీ స్థాయిలో అమ్ముతున్నప్పటికీ కనీసం వారిపై నిఘా, కూడా ఏర్పాటు చేయకుండా, అధికారులు కూడా ఐఫోన్ 16 గ్లోబల్ ఫోన్లను వాడుతున్నారంటే ఎంతటి మోజులో పడ్డారు అర్థం అవుతుంది.. జిల్లా పోలీసు అధికారులు అడపాదడపా సెకండ్ హ్యాండ్ ఫోన్లను పోగొట్టుకున్న వారికి వారి ఫోన్లను అప్పగిస్తున్నారు తప్ప గ్లోబల్ విక్రయాలు కొనసాగిస్తున్న షాపులపై ఏమాత్రం పట్టించుకోకుండా ఉన్నారనే ,విమర్శలు ఉన్నాయి, గతంలో ఉన్న జిల్లా ఎస్పీ సెకండ్ హ్యాండ్ ఫోన్లో విక్రయాలు కొనసాగిస్తున్న వారిపై గట్టిగా ఏర్పాటు చేసి ఎలాంటి అవినీతి జరగకుండా

మిగతా 2లో

## అనంతపురంలో విచ్చలవిడిగా బైక్ రైడర్లు.!

### అర్ధరాత్రి పూట నగరంలో జోరుగా శబ్దాలు చేస్తూ హెవీ స్పీడ్‌తో భయభ్రాంతులకులోను చేస్తున్న యువత!



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో గత కొన్ని రోజులుగా యువత అర్ధరాత్రి పూట, బుల్లెట్ ,కెటిఎమ్ బైక్ లలో జోరుగా షికారులు చేస్తూ నగరంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ బైక్ రైడ్లు చేస్తున్నారు.అనంతపురం నగరంలోని యువత ఊరు బయట ఉన్న హైదరాబాద్ చెఫ్, హోటల్ వద్దకు బైక్ రైడింగ్ చేస్తూ ప్రతిరోజు వెళుతున్న పరిస్థితి.. అడ్డుకట్ట వేసే వారు లేక, యువత జోరుగా బైక్లపై వెళ్తూ ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.కొన్ని రోజుల క్రితం జిల్లా ఎస్పీ,పెడదోవ పడుతున్న యువత బైక్ల, సైలెన్సర్లను తీసుకొని టవర్ క్లాక్ వద్ద, బహిరంగంగా ధ్వంసం చేశారు, అయినప్పటికీ యువతలో మార్పు రాలేదు. ప్రతిరోజు యువత బైక్ రైడింగ్ లు చేస్తూ స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు అనంతపురం నగర శివారులోని ప్రధానంగా ఉన్న హోటలలో అర్ధరాత్రి వరకు యువత, బాతాకాన్ని, కొడుతూ స్నేహితులతో షికారులు చేస్తూ బైకులపై తిరుగుతున్నారు స్థానికంగా ఉన్న పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఆరోపణలు ఉన్నాయి.అనంతపురం నగరంలో ప్రధానంగా తపోవనం నుంచి, రాప్తాడు వరకు ప్రతిరోజు రాత్రిపూట పోటాపోటీగా రైడ్లు చేస్తూ పక్కన వెళ్తున్న వాహనాలను పట్టించుకోకుండా వెళ్తున్నారు.ఇలా వెళ్తున్న క్రమంలో ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. స్థానిక పోలీస్ అధికారులు నిఘా, పెట్టి యువతను కంట్రోల్ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రోగుల బాధలు పట్టని ఉన్నతాధికారులు!!

## స్వార్థంతో అత్యవసర విభాగానికి తూట్లు

### - 40 పడకలు పట్టాల్సిన చోట పది పడకలే..

### - కనీస అవగాహన లేని దౌర్భాగ్య పరిస్థితి

**అనంతపురం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఉన్నతాధికారికి రోగుల బాధలు ఏమాత్రం పట్టవని ఆయన వ్యవహరిస్తున్న తీరునుబట్టి ఇట్టే అర్థమవుతుంది. గతంలో ఉన్న ఉన్నతాధికారి కేవలం అత్యవసర వైద్య విభాగానికి 40 పడకలు అవసరమనే ఉద్దేశంతో ఎలాంటి నిబంధనలను అడ్డంకులను పూర్తిగా అధిగమించి నిర్మిస్తున్న విభాగంలో 40 పడకలు ఏర్పాటు చేసేందుకు అన్ని చర్యలు చేపట్టారు. కానీ ఆసుపత్రి చేసుకున్న దౌర్భాగ్యమో లేక రోగులకు పట్టిన దరిద్రమో అర్థం కాని పరిస్థితి తో ఇటీవల ఓ ఉన్నతాధికారి అతనికి సహాయంగా వ్యవహరిస్తున్న మరో ఉన్నతాధికారి ఆసుపత్రిని భ్రష్టు పట్టించడమే లక్ష్యంగా ఏర్పాటు చేస్తున్న విభాగంలో తమ విభాగానికి మొత్తం మూడు ప్రత్యేక గదులను ఏర్పాటు చేయాలని చెప్పడంతో అందరూ ఖంగు తిన్నారు. అదేవిధంగా ప్రస్తుతం


మిగతా 2లో




### పెన్నహోబిలంలో విద్యాలక్ష్మి రూపంలో...

# ఉద్భవలక్ష్మి అమ్మవారు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి దేవాలయం దిగువన వెలసిన ఉద్భవలక్ష్మి అమ్మవారి దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. ఆశ్వీయుజ శుద్ధ సప్తమి సోమవారం ఉద్భవలక్ష్మి అమ్మవారు విద్యాలక్ష్మి రూపంలో కొలువై భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే ఉద్భవలక్ష్మి అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి అమ్మవారిని విద్యాలక్ష్మి అలంకారములో కొలువుదీర్చారు. అనంతరం అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపి, తదుపరి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా అమ్మవారి దర్శనార్థం తరలివచ్చిన భక్తులు విద్యాలక్ష్మి అలంకారములో కొలువైన ఉద్భవలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ఆమె ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.



## ఎంపీడీవోకు సన్మానం



గుమ్మగట్ట మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల కేంద్రానికి పదోన్నతిపై నూతనంగా వచ్చిన ఎంపీడీఓ వి జయరాములు మర్యాదపూ ర్వకంగా మండల నాయకులతో కలసి సర్పంచులు బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి, కే పి దొడ్డి సర్పంచ్ రమేష్, కోనబావి సర్పంచ్ రాజేష్, నేత్రపల్లి సర్పంచ్ వేమరెడ్డి, గలగల సర్పంచ్ సిద్ధప్ప, అడిగుప్ప సర్పంచులు కలిసి శాలువా పులమాలతో ఘనంగా సత్కరిం చిన గుమ్మగట్ట మండల బేలోడు సర్పంచ్ కోట్ల ఉమేష్ రెడ్డి కెపి దొడ్డి రమేష్ తదనం తరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల అభివృద్ధి కొరకు చేపట్టాల్సిన విషయాలను ఎంపీడీఓ వి జయరాములు విన్నవించారు అన్ని గ్రామాల్లో తాగునీటి, మరియు ఇతర సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోని మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయాల న్నారు. అధికారులు కూడా తోడ్పాటు అందించి గ్రామాల అభివృద్ధికి బాటలు వేయాలని ఎంపీడీఓ జయరాములు కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎంపీటీసీ మహబూబ్ బీ



అనంతపురం, మేజర్ న్యూస్ : రుద్రంపేట పంచాయతీ పంతులు కాలనీ నందు స్థానికరాలు సఫియా అనే పేరు గల ఆమె ఉదయం ఐదు గంటలకు మరణించినది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఒక్క కుమారుడు పేద కుటుంబం స్థానిక నాయకులు వార్డు నెంబరు ఎంఎస్ఎస్ సేవా సంస్థ అధ్యక్షులు సాదిక్ వలి కి తెలియజేశారు. ఎమ్ ఎస్ ఎస్ సేవా సంస్థ ఆధ్వర్యంలో తక్షణ ఆర్థిక సాయం అంత్యక్రియలకు వైయస్సార్సీపి ఎంపీటీసీ మహబూబ్ బీ చేతుల మీదుగా వారి కుటుంబానికి 5000 రూపాయలు నగదును అందజేశారు. వారి కుటుంబానికి పరామర్శించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. దీంతో స్థానిక ఎంపీటీసీ మహబూబ్ బీ, ఎం ఎస్ ఎస్ సాదిక్ వలి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. వారికి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## గ్రామీణ రోడ్ల మరమ్మతు పనుల్లో అధికారుల నిర్లక్ష్యం..



గుమ్మగట్ట: మేజర్ న్యూస్: గుమ్మగట్ట మండల కేంద్రంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లు గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల ప్రభావం వల్ల రోడ్లు అద్వాన స్థితికి చేరాయని ముఖ్యంగా కలుగోడు గ్రామం నుండి జె వెంకటం పల్లి గ్రామానికి వెళ్లే కాల్వకు గల బ్రిడ్జి శిథిలావస్థకు చేరింద న్నారు. తమ గ్రామంలో గత కొన్నేళ్లుగా బస్ సెంటర్ శిథిలావస్థకు చేరిన పట్టించుకోలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ క్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నియోజకవర్గ కార్యదర్శి ఎస్పి ఆంజనేయులు గ్రామస్తులు కలిసి ఎంపీడీవో జయరాములు కు వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుత జరుగుతున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా నిత్యము విద్యార్థులతో రద్దీగా ఉండే గ్రామంలో బస్సు సెంటర్ ను పున:నిర్మాణం చేపట్టాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగరాజు ,రామచంద్రప్ప, అన్నయ్య, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ అందజేత



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ముదిరెడ్డిపల్లి నుండి బాల యోగి కూడలిలో గోపాల్ మాస్టర్, రామాం జనేయులు కరాటే మాస్టర్ అధ్యక్షతన నరేష్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో కరాటేలో శిక్షణ పొందినటువంటి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా కరాటే విద్యార్థులకు పెద్ద ఎత్తున శిక్షణ పై పోటీ పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు ఎంతో అద్భుతంగా విన్యాసాలతో అబ్బుర పరిచారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బ్లాక్ బెల్ట్ లను గోపాల్ మాస్టర్, నరేష్ మాస్టర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాల నుండి ఈ కరాటే శిక్షణ నిర్వహిస్తున్నామని విద్యతోపాటు శారీరకంగా ఆరోగ్యాన్ని పొంది భవిష్యత్తులో ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు యాలిని, యాసిని, రక్షిత, సాయిహిమని, అనన్య సాయి, మంజుశ్రీ, అమృత, భావన, కార్తీక్, బాన వివేక్ తేజ్పాల్ అదేవిధంగా ముదిరెడ్డిపల్లి వాసులు ఏసీ నాగరాజు, డిసి రఘునాథ్, అశ్వత్ నారాయణ, మురళి, దాసరి లక్ష్మీనారాయణ, పురిడి మంజునాథ్, నటేష్ పాల్గొన్నారు.

## సూపర్ జీఎస్టీపై దుకాణ యజమానులకు అవగాహన



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని సూపర్ జీఎస్టీ పై దుకాణ యజమానులకు సోమవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి శ్రీనివాసులు అవ గాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్ జిఎస్ఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమంలో బాగంగా షాపులను తనిఖీ చేసి జి ఎస్ టి తగ్గుదల వలన వస్తువుల రేట్ల లో వచ్చిన మార్పుల గురించి షాప్ యజ మానులకు ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు ప్రజలు పంచాయతీ కార్యదర్శి దాదా సాహెబ్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్లోబల్ , ఇంటర్నేషనల్ మాయలో యువత

మొదటి పేజీ తరువాయి

కట్టడి చేశారు. అయితే ఇప్పుడున్న పరిస్థితులలో విదేశీ ఫోన్ల పేరుతో కమలానగర్ లో ఉన్న కొన్ని సెకండ్ హ్యాండ్ ఫోన్లు విక్రయాలు కొనసాగించే షాపులు మాత్రం అధికారులకు కూడా గ్లోబల్ ఫోన్లు విక్రయిస్తూ తమ సత్తా చాటుతున్నారు. ఏ షాపులో చూసిన లక్షల విలువ చేసే ఫోన్లు వందల కొద్ది స్టాక్ ఉన్నాయంటే వారు ఏ స్థాయిలో వ్యాపారాలు చేస్తున్నారో స్పష్టమవుతుంది. కస్టమర్లకు కూడా స్వదేశీ విదేశీ ఫోన్ లని చెప్పకుండా, అమ్మకాలు కొనసాగిస్తూ కస్టమర్లను ముంచుతున్నారు. ఒక్కో ఫోను మీద సుమారుగా 20000 నుంచి 30 వేల రూపాయల రేట్లు తేడా ఉంటుండడంపై ప్రతిరోజు లక్షల రూపాయలను సంపాదిస్తున్నారు. సాంసంగ్ ఆపిల్ ఫోన్లు ఏవి న్యూ లాంచ్ అయిన, లాంచ్ అయిన కొన్ని వారాలు వీరి, షాపులు కిటకిటలాడుతూ ఉంటాయంటే యువత ఏ మేరకు తమ బంగారు భవిష్యత్తును పోగొట్టుకుంటున్నారు, అనే విషయం స్పష్టం అవుతుంది.

### రోగుల బాధలు పట్టని ఉన్నతాధికారులు!!

# స్వార్థంతో అత్యవసర విభాగానికి తూట్లు

మొదటి పేజీ తరువాయి

ఏర్పాటు చేస్తున్న విభాగంలో మరోచోట కూడా తమకు మూడు ప్రత్యేక గదులను కేటాయించాలని కోరడంతో ప్రస్తుతం 40 పడకలుగా విస్తరిస్తున్న అత్యవసర విభాగం కేవలం 10 పడకలు మాత్రమే పట్టే దౌర్భాగ్యమైన పరిస్థితికి దిగజారింది.

**వీరి నిర్ణయాలతో రోగులకు తిప్పలే..**

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో కొందరి అధికారుల వ్యవహారం సర్వత్రా విమర్శలకు తావిస్తోంది. ఆసుపత్రి ప్రాంగణంలో రోగులకు అయ్యా వైద్యం అందించండి మహాప్రభు అని వేడుకుంటున్న వైద్యం అందించకపోవడం ఇక్కడి వైద్యులకు వెన్నతో పెట్టిన విద్య. వారు తప్పిదాలు చేస్తున్న ఇక్కడి అధికారులకు మాత్రం చీమ కుట్టినట్లు అయినా కనిపించదు. వారి జల్సాలకు వారి వ్యవహార తీరుకు రోగుల బాధలు పట్టవా అంటూ తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోగులకు కనీసం వీల్ చైర్ లు, స్ట్రెచ్ ర్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కనీసం వాటిని ఏర్పాటు చేయాలని ఇంగిత జ్ఞానం కూడా పూర్తిగా ప్రస్తుత అధికార యంత్రాంగం పూర్తిగా మరచి పోయింది. ఆసుపత్రికి వచ్చే ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులను మభ్యపెట్టడం రోగులకు ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వైద్య సేవలను అందిస్తున్నామని కలరింగ్ ఇవ్వడం తప్ప కనీసం ఉదయం 9 గంటల వరకు విధులలో ఉండాలనే నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేసారని వారిని సకాలంలో విధులు నిర్వహించేలా చేయాలని ఇంగిత జ్ఞానం కూడా సదరు ఉన్నతాధికారులు వ్యవహరించడం లేదు. వీటికి తోడు రీజినల్ మెడికల్ ఆఫీసర్లుగా విధులు నిర్వహిస్తున్న వారు



11 గంటలకు రావడం ఒంటిగంటకు తుర్రుమనడం వీరు చేసినది ఏమీ లేదు. కేవలం ఆసుపత్రి ప్రాంగణంలో తమ తల దూర్చి అందుతున్న వైద్య సేవలలో భ్రష్టు పట్టించే వ్యవహారం తప్ప వారు చేసింది ఏమీ లేదంటూ తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆసుపత్రిని పూర్తిగా గాలికి వదిలేసారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆసుపత్రిలో నిర్మిస్తున్న అత్యవసర వైద్య విభాగానికి గతంలో ఉన్న విధంగానే 40 పడకలను అందుబాటులోకి తీసుకురావాలని పెద్ద ఎత్తున డిమాండ్ కొనసాగుతోంది. దీనిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు. రోగుల బాధలు పట్టని ఇలాంటి ఉన్నతాధికారులు ఆసుపత్రికి అవసరమా అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార యంత్రాంగం ఇప్పటికైనా తమ వంకర బుద్ధిని మార్చుకొని ఆసుపత్రి అభివృద్ధికి పాటుపడాలని కోరుతున్నారు.

## పద్మశాలి కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న మంగళగిరి ప్రాం తానికి చెందిన పద్మ శాలి అవ్వరు నరేష్ కుటుంబాన్ని ఏపీ పద్మశాలి సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నందన్ అబద్దయ్య, డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పోరాళ్ల పురుషోత్తంలు సోమవారం పరామర్శించారు. ఈ సం దర్భంగా వారు నరేష్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. కుటుంబంలో చదువుతున్న ఆడబిడ్డలకు తప్పకుండా న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.దహన సంస్కారాలకు పదివేల రూపా యలు కుటుంబ సభ్యులకు వారు అందజేశారు.

## ముగిసిన ఛాంపియన్షిప్ పోటీలు



కదిరి, మేజర్ న్యూస్: హిందూపురం లోని ఎంజీఎం హై స్కూల్ ప్రాంగణం నందు ఈనెల 27 28 తేదీల్లో రెజ్లింగ్, గ్రాఫింగ్ ఛాంపియన్షిప్ 2025 పోటీలు ముంచినట్లు కరాటే మాస్టర్లు తెలిపారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథులుగా హిందూపురం డిఎస్పి మహేష్, రూరల్ సీఐ ఆంజనేయులు, టౌన్ సిఐ అబ్దుల్, కరీం హాజరైనట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పోటీలలో కదిరికి చెందిన విద్యార్థులు సిరి, నికిత, ఐమాన్, ఆశీర్వాద్ ,కిరణ్, ప్రగ్నేష్, యశ్వంత్, కేశవ వర్ధన్ విద్యార్థులు బహుమతులు గెలుచుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఖైరతా మాస్టర్ షేక్షావలి, మార్షల్ ఆర్ట్ ముర ళీకృష్ణ, ఆంధ్ర ప్రదేశ్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మీనా రాయణ, సాయి సుమతి , సాయిలత పాల్గొన్నారు.

## సరస్వతి దేవి అలంకరణలో కొత్త బావి గంగమ్మ అమ్మవారు



నల్లమాడ, మేజర్ న్యూస్ : దసరా దేవినవ రాత్రుల ఉత్సవాలలో భాగం గా నల్లమాడలో కొత్త బావి గంగమ్మ అమ్మవారు ఎనిమిదవ రోజు సరస్వతి దేవి అవతారంలో సోమవారం దర్శన మిచ్చారు. నల్లమాడ, చిల్లగూర్లపల్లి కి గ్రామానికి చెందిన భక్తుల అధిక సంఖ్య లో తరలివచ్చి పూజలు నిర్వహించి అమ్మవారినీ దర్శించుకో వడం జరిగింది. ఆపై కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నల్లమాడ చిల్ల గూర్ల పల్లి గ్రామానికి చెందిన వాసుదేవగుప్తా కుటుంబ సభ్యులు అశోక్, కుటుంబ సభ్యులు అమ్మవారికి ప్రత్యేక పూజల నిర్వ హించారు.

## చదువుల తల్లి సరస్వతీ దివ్య అలంకరణలో వాసవి మాత



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం ఏడో రోజు స్థానిక కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో చదువుల తల్లి సరస్వతి దేవి దివ్య లంకరణలో వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. శ్రీ సరస్వతీ దేవికి ప్రీతికరమైన మూలా నక్షత్రం తిథి కావడం తో శ్రీ సరస్వతి దేవి దివ్యలంకరణలో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని విద్యార్థులు, ఉద్యోగార్థులు, మహిళలు పెద్ద ఎత్తున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా అ భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ నిర్వహించారు.

# భూ రీ సర్వేతో భూవివాదాల శాశ్వత పరిష్కారం

**లత్తవరంలో భూ రీ సర్వే మూడో దశ గ్రామ సభ**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ రీ సర్వే చర్యలతో చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం దక్కుతుందని తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, రీ సర్వే ఉప తహసిల్దార్ పవన్ కుమార్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు తెలిపారు. మండలంలోని లత్తవరం గ్రామంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా అధ్యక్షతన మూడోదశ భూ రీ సర్వే గ్రామ సభ నిర్వహించగా తెదేపా నాయకులు, మాజీ సర్పంచ్ బోధపాటి గోవిందప్ప ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ బోదపాటి గోవిందప్ప మాట్లాడుతూ భూ రీ సర్వేతో ఎంతోకలంగా అపరిస్కృతంగా ఉన్న భూమి సరిహద్దు వివాదాలతో పాటు అన్ని రకాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని గుర్తు చేశారు. రీ సర్వే పనులకు గ్రామ రైతులు సహకరించాలని ఆయన కోరారు. గ్రామంలో రీ సర్వే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రామకృష్ణ, వీఆర్వో షేక్షావలి, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా వలన లాభాలు నష్టాలు

**పోటీ పరీక్షల్లో మొదటి స్థానం సాధించిన విద్యార్థినులు**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాల పాఠశాల విద్యాశాఖ వారిది ఫౌండేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన జిల్లాస్థాయి డిబేట్ (సోషల్ మీడియా వలన లాభాలు మరియు నష్టాలు) పోటీలలో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల బెలుగుప్ప విద్యార్థినులు మేఘనా భాయి, ఐశ్వర్యలు మొదటి స్థానం సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకట ప్రసాద్ తెలియజేశారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినిలు అక్టోబర్ నెల 10వ తేదీ రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొనాల్సి ఉంటుంది తెలిపారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల గైడ్ టీచర్ గణిత ఉపాధ్యాయుడు కె గోవింద్ రెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులను అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా ప్రథమ స్థానంలో రాణించాలని కోరుకుంటున్నాం అన్నారు. విద్యార్థినులు మేఘనా భాయ్ మరియు ఐశ్వర్యాలు మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారులు పి మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు ప్రోత్సాహంతోనే జిల్లా స్థాయిలో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు.

## సరస్వతి దేవి అలంకారంలో ఉరగాద్రి చౌడేశ్వరి దేవి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో కొండ దిగువన వెలసిన ఉరగాద్రి చౌడేశ్వరి దేవాలయంలో చౌడేశ్వరి అమ్మవారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆశ్వీయుజ శుద్ధ సప్తమి సోమవారం సరస్వతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ కొత్త శరత్ ఆదేశాల మేరకు ఆలయ అర్చకులు వేకువ జామునే అమ్మవారిని విశేషంగా అలంకరించి సరస్వతీ రూపంలో కొలువుదీర్చారు. చౌడేశ్వరి దేవి అమ్మవారి మూలమూర్తికి పంచామృతాభిషేకం నిర్వహించి, పట్టు వస్త్రాలు, సుగంధ పుష్పాలతో అందంగా అలంకరించి సరస్వతి దేవి రూపంలో కొలువు దీర్చారు. అనంతరం అమ్మవారికి విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. తదుపరి భక్తులకు ఉదయం నుంచి రాత్రి 9గంటల వరకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునేందుకు అనుమతించారు. దేవాంగుల కుల దైవం ఉరగాద్రి చౌడేశ్వరి దేవిని దర్శించుకునేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. సరస్వతి రూపంలో కొలువుదీరిన ఉరగాద్రి చౌడేశ్వరి అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు పోటెత్తారు. . ఈ కార్యక్రమంలో దేవాంగ కుల ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

# మాల్యం కనేకల్లుకు దారెటు.. రోడ్డంతా గుంతల మయం



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ నుండి మాల్యం మీదగా ఉరవకొండ పోయే దారిలో చినుకు పడిందంటే చాలు ద్విచక్ర వాహన దారులు అదుపు తప్పి ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ దారి అంతా పెద్ద పెద్ద గుంతలతో నిండిపోయి వర్షపు నీటితో నిండిపోయి ద్విచక్ర వాహనదారులు ఎలా వెళ్లాలో అర్థం కావడం లేదు. ఈ దారి కొద్దిపాటి చినుకులకు కూడా తడిసిపోయి దారి అంతా బురదమయం. రాయదుర్గం నుండి ఉరవకొండకు వెళ్ళుటకు ఈ దారి ఒకటే ఈ దారిలో నుండి కనేకల్ గ్రామం దాటగానే వేదవతి హగిరి దగ్గర ఉన్న డేసెట్ కాలువ దగ్గర ఈదారి తారు రోడ్డు నందు అంత గుంతల మయం, ఈ దారి నందు బస్సులు, ట్రాక్టర్లు, వాహనాలు టిప్పర్లు పెద్ద పెద్ద బండ్లు కూడా ఈ దారి మీద వెళ్లవలసిందే. ఈ దారిలో ఏదైనా బస్సు గానీ లారీ గాని ఈ గుంతులో చిక్కుకున్నదంటే ఇంకా అంతే సంగతులు, ఏ వాహనం కూడా పోయేదానికి కూడా దారి ఉండదు అటువంటి దారి ఇది. అలాంటిది ఈ దారిలో కనేకల్ దాటగానే హగిరి వేదాతి వరకు ఇదే గుంతలమయంతో దారి పొడుగునా అవస్థలు పడుతూ బిక్కుబిక్కుమంటూ వస్తూ పోతున్న ప్రజలు, అర చేతులో ప్రాణాలు పెట్టుకొని నడుపుతున్న డ్రైవర్లు, ఇకనైనా అధికారులు స్పం దించి ఈ దారికి మోచ మార్గం కల్పించాలని కనీసం ప్రస్తుతానికి గరుసు మట్టి వేసి ఆ గుంతలను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## తూముకుంటలో యూరియా పంపిణీ



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తూముకుంటలో సోమవారం రెతులకు యూరియాను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు సబ్సీడీతో అందించే యూరియాను పలువురు రైతులకు అధికారులు, టీడీపీ నాయకులు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందజేస్తున్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మంజునాథ్, రైతు సేవాకేంద్రం ప్రతినిధి అమీనా, టీడీపీ నాయకులు విఠల్, మంజునాథ, హనుమంతరాయుడు, నాగభూషణ, స్కూల్ కమిటీ చైర్మన్ ఏంసి గంగాధర్, ఈడిగా యుగంధర్, డీలర్ వసంత, జనసేన నాయకులు గంగాధర, రైతులు పాల్గొన్నారు.

## వైద్య ఆరోగ్య సిబ్బంది సమయపాలన పాటించాలి

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఈబి దేవి**



**విడపనకల్, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి దేవి సూచించారు. సోమవారం సాయంత్రం మండలంలోని కొట్టాలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని వైద్యాధికారి ఈ బి దేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పీహెచ్సీ సిబ్బంది విధుల పట్ల అలసత్వం ప్రదర్శి ంచకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది నాగరాజు, స్టాఫ్ నర్స్ అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల దినోత్సవం




**కంబదూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని ఒంటిరెడ్డిపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన తహసిల్దార్ బాలకిషన్ పౌర హక్కుల గురించి ప్రజలకు తెలియజేసి అనంతరం మాట్లాడుతూ బాలవిహాల అరికట్టడానికి కనీసం 20 సంవత్సరాలు పైబడి ఉండే వాళ్లకు పెళ్లిళ్లు చేయాలని వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. అలాగే సోషల్ వెల్ఫేర్ హాస్టల్ వార్డెన్ నాగరాజు మాట్లాడుతూ టెన్త్ క్లాస్ ఫెయిల్ అయిన పిల్లలకి మన హాస్టల్లో వసతి కల్పిస్తాము, చదువుకొని వచ్చే సంవత్సరం ఎగ్జామ్స్ రాసి ఉత్తీర్ణత అయి ఉన్నత చదువులు చదవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంబదూరు వీఆర్వో సంజీవ, నాలుగవ సచివాలయ వీఆర్వో రమేష్, వెట్టి సుమంత్, గ్రామ రైతులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కనకదాసు సర్కిల్లో ఆక్రమణలు తొలగించండి

**టీడీపీ నాయకులు, కురుబ కులస్థులు**



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని కంబదూరు రోడ్డు ఆర్ అండ్ బీ రింగ్ రోడ్డులో విగ్రహం ఏర్పాటు, అభివృద్ధికి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు చొరవతో కనకదాసు సర్కిల్ అభివృద్ధి చేస్తున్నారు. నవంబర్ నెల 8వ తేదీన భక్త కనకదాసు విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేదా విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆహ్వానించారు. కావున విగ్రహ ఆవిష్కరణ లోగా కంబదూరు రింగ్ రోడ్డులో జరిగిన అక్రమణలను డివిజనల్ సర్వేయర్ ను పంపి సర్వే చేయించి ఆక్రమణలు తొలగించి కనకదాసు సర్కిల్ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంత్ బాబుని కలసి వినతిపత్రం అందజేసిన తెలుగుదేశం పార్టీ కన్వీనర్లు ధనంజయ, చర్మస్ వలి, శ్రీరాములు, గోళ్ళ వెంకటేష్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోరేపల్లి మల్లికార్జున, తెలుగుదేశం పార్టీ తాలూకా సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మంజునాథ స్వామి ఆలయానికి రూ.లక్ష వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక శ్రీ మంజు నాథ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో మంజు నాథ స్వామికి జరుగు ఆరాధ నోత్సవాలు కార్యక్ర మానికి ఆరోజున భక్తులకు అన్నదాన ప్రసాదం కోసం బెలుగుప్ప గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ ఆర్ వెంకటేశ్వర్లు దేవస్థానానికి రూ.1,00,200లు నగదును ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం అందజేశారు. రిటైర్డ్ టీచర్ మాట్లాడుతూ నగదును ప్రతి సంవత్సరం శ్రావణమాసంలో జరిగే స్వామివారి ఆరాధనోత్సవములో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమానికి ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## గ్రామాలలో "స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్"

**మీ ఆరోగ్యం మీ చేతిలో - డాక్టర్ కార్తీక్ కుమార్**



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎర్రగుడి ఆవులన్న ఆవులన్న గ్రామంలో "స్వస్త్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మాలు ముఖ్య అతిథులుగా సర్పంచ్లు రామ్మోహన్ చౌదరి, ప్రకాష్ రెడ్డి పాల్గొనగా డాక్టర్ కార్తీక్ రెడ్డి, రిషికేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఆరోగ్యం, పరిశుభ్రత, ఋతు క్రమములో వచ్చే మార్పులు, గురించి మహిళలకు డాక్టర్ తెలిపారు. పిల్లలకు సమతుల్య ఆహారం, గర్భిణీలకు, రక్తహీనత తొలగించడానికి పోషక ఆహారం గురించి తెలిపి మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటరమణ, పద్మావతి, సరోజ, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణదుర్గం పట్టణ సిఐగా హరినాథ్ రెడ్డి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ సోమవారం పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈయన అనంతపురం క్రైమ్ బ్రాంచ్ నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ యువరాజ్ ఈఆర్ కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ హరినాథ్ మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేసిన అనుభవం ఉంది. ఉన్నతాధికారుల ఆదేశానుసారం పట్టణంలో ఎటువంటి అసంఘిక కార్యకలాపాలు జరగకుండా, ఎటువంటి అవినీతి కి పాల్పడకుండా, పట్టణంలో మట్కా, పేకాట, అక్రమ మద్యం ప్రత్యేక నిఘా పెట్టి పనిచేస్తానని తెలియజేశారు.

## పోక్సో కేసులను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకుంటుంది..

### - జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



పుట్టపర్తి. మేజర్ న్యూస్: మహిళలు చిన్నారులు రక్షణే మొదటి కర్తవ్యంగా పోలీసులు పనిచేస్తున్నారని, పోక్సో కేసుల వ్యవహారంలో పోలీస్ శాఖ సీరియస్ గా తీసుకుంటూ బాధితుల నుండి ఫిర్యాదు అందిన వెంటనే , కేసులు కట్టి ముద్దాయిలను జైలుకు పంపుతున్నామని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలియజేశారు. జూన్ 2024 సెప్టెంబర్ 2025 వరకు 110 కేసులు నమోదు కాగా, అందులో 79 పోక్సో కేసులు, మిగిలిన 31 కేసుల మిస్సింగ్ కేసులుగా నమోదు కాబడి తరువాత పోక్సో కేసులుగా మార్చడం జరిగిందన్నారు. రామగిరి మండలంలో పోక్సో కేసుకు సంబంధించిన సంఘటనలో గత రెండు సంవత్సరాల నుండి జరుగుతూ వస్తుందని ఈ కేసును పోలీసులే బయటకు తీసి ఇందులో ముద్దాయిలందరినీ జైలుకు పంపడం జరిగిందన్నారు. అంతేగాక పోక్సో కేసులలో కొన్ని బాల్యవివాహాలను గుర్తించి చర్యలు తీసుకోవడంతోపాటు, జిల్లా వ్యాప్తంగా బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రస్తుతం పోలీసులు న్యాయం చేస్తారని నమ్మకంతోనే బాధితులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయడం జరుగుతుందని, పోక్స్ కేసుల విషయంలో అసత్య ప్రచారాలు చేయడం సరికాదని జిల్లా ఎస్పీ సూచించారు.

## బోయపేట, ఇందిరా నగర్ నందు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయాలని ఇది రాష్ట్రమంతా అమలు జరగాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా హిందూపురం పట్టణంలో ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు బోయపేట, ఇందిరా నగర్ నందు వార్డు కౌన్సిలర్ సతీష్ కుమార్ అధ్యక్షతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకొని రావడానికి చాలా సులువుగా ఉంటుందని, స్మార్ట్ రేషన్ కార్డులో క్యూ ఆర్ కోడ్ ఉండడం వలన ఎటువంటి మోసాలు చేసే అవకాశం లేదని, ఈ కార్డుని జాగ్రతగా పెట్టుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శివ, సచివాలయం సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## యువతలో ఆధ్యాత్మికతను పెంపొందించాల్సిన అవసరం ఉంది

### నగర మేయర్ మహమ్మద్ వసీం



అనంతపురం, మేజర్ న్యూస్ : నేటి యువతలో ఆధ్యాత్మికతను పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని నగర మేయర్ మహమ్మద్ వసీం సూచించారు.నగరంలోని కోర్ట్ రోడ్ వరధాన్యజేయ స్వామి దేవాలయంలో వారం రోజుల పాటు నిర్వహించిన భాగవత పారాయణం సోమవారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి నగర మేయర్ మహమ్మద్ వసీం ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత మొబైల్ ఫోన్ లలో కాలం గడుపుతున్నారని వారిని ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు మళ్లించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు.వారం రోజుల పాటు ఎంతో నిష్ఠతో,భక్తి భావంతో రామాయణ పారాయణం చేసిన నిర్వాహకులను ఆయన అభినందించారు.కార్యక్రమంలో కార్పొరేటర్ కమల్ భూషణ్,వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డి తోపాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ గంజాయి వ్యతిరేక అవగాహన

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : ఈగల్ ఐజిపి రవికృష్ణ, ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ఎస్పీ. జగదీష్ సూచనలు మేరకు, అనంతపురం రైల్వే స్టేషన్ పరిధిలో "డ్రగ్స్ వద్దు బ్రో" అనే డ్రగ్స్ గంజాయి వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది, ప్రయాణికులు, ఆటో డ్రైవర్లు, వ్యాపారులకు డ్రగ్స్, గంజాయి వాడకం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, సామాజిక సమస్యలతో పాటు ఎన్ డి పి ఎస్ చట్టం ప్రకారం ఉన్న కఠిన శిక్షల గురించి అవగాహన కల్పించారు. ప్రజల్లో "డ్రగ్స్ వద్దు బ్రో %-% లైఫ్ అంటే ఒక అవకాశం, దాన్ని వృథా చేసుకోకండి" అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేశారు. అనంతరం ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలు, ప్లాట్‌ఫాం ప్రాంతం, రైల్వే పరిసరాల్లో నిషేధిత పదార్థాలు రవాణా జరుగుతుందేమో అని సవివరంగా తనిఖీలు నిర్వహించారు.



# నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

- కదిరి ప్రభుత్వాసుపత్రిలో అన్నా క్యాంటిన్ తీసుకొస్తున్నాం
- 20రోజుల్లో చెరువులను నీటితో నింపుతాం - మైనార్టీ రెసిడెన్సియల్ పాఠశాలకై రూ. 7కోట్లు మంజూరు
- వచ్చే నెలలో కదిరి పర్యటనకు డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ వస్తున్నారు.. తర్వరలోనే పర్యటన తేదీలు వెల్లడిస్తాం
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నామని, ఈ నెలలో జరిగిన అసెంబ్లీ సమావేశాల తాను పాల్గొనడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికోసం చర్యలు చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని ఆర్‌అండ్‌బీ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా తలుపుల మండలంలోని కొండారెడ్డి చెరువుకి అందిస్తామని, వందకు వందశాతం నీరు నింపుతామన్నారు. అలాగే ధనియానిచెరువుకు సైతం నీటితో నింపుతామన్నారు. రెండు నెలల పాటు హెచ్‌ఎన్‌ఎస్ కాలువ ద్వారా నీటి ప్రవాహం ఉంటుందని, 20రోజుల్లోనే చెరువులను నీటితో నింపుతాముని తలుపుల మండల ప్రజలు అభద్రతా భావానికి లోనుకావద్దని సూచించారు. పట్టణంలో నిర్మితమవుతున్న మైనార్టీ రెసిడెన్షియల్‌లో పాఠశాలలకు అదనపు నిధులు కేటాయించాలని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడ జరిగిందని, మంత్రి స్పందించి అదనంగా రూ. 7కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అవకతవకలపై విచారణ చేపట్టి, అర్హులకు న్యాయం జరిగేలా చూస్తామని, ఇదే విషయాన్ని హౌసింగ్ మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. పట్టణంలోని పాత మున్సిపాల్టీ భవనం, మున్సిపల్ పాత పెద్ద స్కూల్ భవనాలు శిథిలావస్థలలో ఉన్నాయని, వాటిని స్థానంలో నూతనంగా గెస్ట్‌హౌస్ నిర్మిస్తామని, అలాగే మున్సిపాల్టీకి కొత్తగా నిధులు తీసుకురావడానికి కృషి చేయడం జరుగుతోందన్నారు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఇటీవల బలిజ సంఘం నాయకులు కలవడం జరిగిందన్నారు. అయితే ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కదిరి నియోజకవర్గానికి ఆహ్వానించినట్లు ఎమ్మెల్యే కందికుంట తెలిపారు. కదిరిలో విగ్రహావిష్కరణతో పాటు కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రావాలని కోరినట్లు తెలిపారు. దేవస్థానం అభివృద్ధితో పాటు ఉప ముఖ్యమంత్రి శాఖ ద్వారా మరిన్ని అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతోందని తెలిపారు. అక్టోబర్ నెలలో ఉప ముఖ్యమంత్రి వచ్చే ఆలోచన ఉందని, త్వరలోనే డిప్యూటీ సీఎం పర్యటన తేదీలను కూడా వెల్లడిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఇటీవల అసెంబ్లీలో ఎమ్మెల్యే బాలక్రిష్ణ మాట్లాడిన భావం సరైనదని, కానీ వైసీపీ నాయకులు ఆలోచన విధానం సరైంది కాదన్నారు. ఎమ్మెల్యే నందమూరి బాలక్రిష్ణపై వైసీపీ నాయకులు ఇష్టానుసారంమాట్లాడుతున్నారని, వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మంచి ప్రభుత్వాన్ని నేరుగా విమర్శించలేక కుటిల యత్నాలకు, అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నట్లు విమర్శించారు. వైసీపీకి అధ్యక్షుడు జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్ష హోదా కోసం కోర్టుకు వెళ్లారని, ఆయన అంతరిక్షంలోకి వెళ్లినా కూడా ప్రతిపక్ష హోదా దక్కదని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అసలు జగన్మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు ఎందుకు రాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. వైసీపీకి కులాలు, పార్టీల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ సమావేశంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు చంద్రశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మగౌరవంతో ఆడుకోవద్దు..

- సచివాలయ ఉద్యోగుల మనోవేదన...
- సమస్యల పరిష్కారం.. హక్కుల సాధనే లక్ష్యంగా పోరుబాట..
- చలో విజయవాడ కార్యక్రమానికి విస్తృత సన్నాహాలు..




**అనంతపురం కార్పొరేషన్, మేజర్ న్యూస్:** ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలు అమలు చెయ్యకపోగా.. అధికారంలోకి వచ్చిన తర్వాత తమ ఆత్మగౌరవంతో ఆడుకోవడాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని పలువురు సచివాలయ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమస్యల పరిష్కారం.. హక్కుల సాధనే లక్ష్యం..**

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న 1207, అనంతపురం కార్పొరేషన్ పరిధిలోని 650 మంది సచివాలయ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం హక్కుల సాధనకు పోరుబాట పట్టారు. ముఖ్యంగా వాలంటరీ విధులు, డోర్ టు డోర్ సర్వే నుంచి తమను తప్పించాలని, నేషనల్ ఇంక్రిమెంట్లు, 9 నెలల అరియర్స్, ఏఎస్ ఇంక్రిమెంట్, జూనియర్ క్యాడర్ అప్గ్రేడ్, అన్ని క్యాడర్లకు సరైన పదోన్నతుల ఛానల్, సెలవు రోజుల్లో పనులు రద్దు, రేసలైజేషన్ ప్రక్రియ లోపాలు సరిదిద్దాలి.. పారదర్శకత లేని బదిలీలపై విచారణ చేయడంతో పాటు ప్రత్యేక చట్టం తీసుకురావాలి.. సచివాలయ ఉద్యోగులను వారి మాతృ శాఖలకు విలీనం చేయాలని ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చలో విజయవాడ కార్యక్రమానికి సన్నాహాలు చేస్తున్నారు.

**అధికారిక వాట్సాప్ గ్రూపుల నుంచి లెఫ్ట్..**

సచివాలయ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం.. హక్కుల సాధనలో భాగంగా ఓవైపు నిరసన తెలుపుతూనే.. మరోవైపు సామాన్య ప్రజలకు అంతే సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా కార్యాచరణ రూపొందించడం విశేషం. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగ జిల్లా నాయకులు సుధాకర్, లక్ష్మీనారాయణ, వరప్రసాద్, మల్లికార్జున, విమల మాట్లాడుతూ.. రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు తాము అధికార వాట్సాప్ గ్రూపుల నుండి విరమించుకుంటున్నామన్నారు. వైదొలిగినప్పటికీ ప్రతిరోజు గ్రామ వార్డు సచివాలయ వర్కింగ్ అవర్స్ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. అక్టోబర్ 1వ తేదీన పింఛన్ల పంపిణీ కార్యక్రమం యధావిధిగా కొనసాగిస్తామని తెలిపారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నిర్వహించిన సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు సిరాల చంద్ర, శివశంకర్, రామకృష్ణ, మల్లికార్జున రెడ్డి, విజయ్, సాయి ప్రతాప్, నాగేంద్ర, ప్రసన్నలక్ష్మి, సునీత, శిరీష తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్‌ను కలిసిన రాప్తాడు ఎమ్మెల్యే..



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ను ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మధ్యాహ్నం రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలెక్టర్ కార్యాలయంలో నూతన కలెక్టర్ గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన శ్యాం ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేశారు. అనంతరం కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇరువురు ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలతో పాటు అభివృద్ధి అంశాలపై చర్చించారు.

## ఇద్దరు కానిస్టేబుళ్లు బదిలీ

పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలోని నల్లమాడ, ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్స్ ను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ధర్మవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న కానిస్టేబుల్ బి. గోవర్ధన్‌ను కదిరి టౌన్ పోలీస్ స్టేషన్ కు, నల్లమాడ పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న హర్షవర్ధన్ రాజు ను రామగిరి పోలీస్ స్టేషన్ కు బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్ కింద వారిని బదిలీ చేస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్లో శిక్షణ పొంది డీఎస్సీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు కలెక్టర్ అభినందనలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఆన్లైన్, అప్లై ద్వారా ఉచిత శిక్షణ పొంది.. 2025 సంవత్సరంలో నిర్వహించిన మెగా డీఎస్సీలో ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అభినందనలు తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని రెవెన్యూ భవన్ లోని గ్రీవెన్స్ హాల్లో బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి ఆధ్వర్యంలో డీఎస్సీ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందజేసి, శాలువ , డైరీ తో సత్కరించారు. బీసీ స్టడీ సర్కిల్ ద్వారా ఆన్ లైన్ ఆఫ్ లైన్ నందు శిక్షణ తీసుకున్న వారిలో 14 మంది ఉద్యోగాలు సాధించడం.. హర్షణీయమని కలెక్టర్ తెలియజేశారు. ఉద్యోగాలు సాధించిన వారిలోజ్వాలాపురం అలేఖ్య (స్కూల్ అసిస్టెంట్ మ్యాథమెటిక్స్), పి. జ్యోతి (స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్), వడ్డే ధనుంజయ (స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీష్), సాకే వరప్రసాద్ తో పాటు మిగతా 10 మందికి ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆంధ్ర ప్రదేశ్ బి.సి.స్టడీ సర్కిల్ సంచాలకులు కుష్బూ కొఠారి తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.సి స్టడీ సర్కిల్ సిబ్బంది కోర్స్ కో ఆర్డినేటర్ పి.రవీంద్ర, అకౌంటెంట్ బి. వెంకట సుబ్బయ్య, జూనియర్ అసిస్టెంట్ జయ ప్రకాష్ లైబ్రేరియన్ బి. శ్రీనివాసులు, అటెండర్స్ గోపాల్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులతో అనుబంధాన్ని పెంచుకుంటున్న గోద్రెజ్ ఆగ్రోవేట్..

### – రైతులకు రూ. 200 వరకు క్యాష్‌బ్యాక్

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** ప్రముఖ విభిన్న వ్యవసాయ–వ్యాపార సమ్మేళనాలలో ఒకటైన గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ (గోద్రెజ్ ఆగ్రోవెట్) ఇటీవల వ్యవసాయ శ్రేయస్సును పెంచడానికి ఆరోగ్యకరమైన నారుమొక్కల ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ మై గ్రేసియా, మై ఫ్రైడ్ అనే పేరుతో దేశవ్యాప్త ప్రచారాన్ని ప్రారంభించిందని గోద్రెజ్ ఆగ్రోవేట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ రాజవేలు తెలిపారు. సరైన సమయంలో గ్రేసియా కీటకనాశినిని చురుకుగా ఉపయోగించడం వల్ల మిరప, క్యాబేజీ, టమాటో, వంకాయ ఇతర పంటలలో తెగుళ్లను నియంత్రించడంలో దీర్ఘకాల వ్యవధి, సమర్థతను అందిస్తుందని వర్షానికి తట్టుకునే అద్భుతమైన శక్తిని కలిగి ఉంటుందన్నారు.ఈ ప్రచారంలో భాగంగా, రైతులను ప్రోత్సహించడానికి మరియు ఉత్పత్తి యొక్క ప్రామాణికతపై వారికి అవగాహన కల్పించడానికి కంపెనీ స్పిన్ అండ్ విన్ పోటీని కూడా ప్రవేశపెట్టింది. మార్చి 2026 వరకు నడిచే ఈ పోటీ ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, తెలుగు, కన్నడ, గుజరాతీ, పంజాబీ, ఒరియా, బెంగాలీ తమిళం భాషలలో అందుబాటులో ఉంటుందన్నారు.

## పట్టణంలో అభివృద్ధి పనులకు భూమిపూజ



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి శతజయంతి ఉత్సవాల సందర్భంగా పుట్టపర్తి పట్టణ ప్రాంతంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూర, శ్రీ సత్యసాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి లు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో రూ. 2.60 కోట్ల అంచనా వ్యయంతో వెస్ట్ గెట్ వద్ద బీటీ రోడ్డు నిర్మాణంతో పాటు పలు ప్రాంతాల్లో 6 రహదారి పనులు, మోటారు బోర్ల ఏర్పాటు తదితర అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్బి ఎస్ఈ సంజీవయ్య, మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్, పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ నరసింహమూర్తి, పలువురు నేతలు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తోంది..

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**అనంతపురం, మేజర్ న్యూస్ :** తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని శారదా నగర్ లో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో నిర్వహించిన వరల్డ్ హార్ట్ డే – 2025 కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో 100 ఇమేజ్ గైడెడ్ పీసీఐ,లు మరియు 500 యాంజియోప్లాస్టీ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయిన సందర్భంగా నిర్వహించిన సంబరాల్లో రాష్ట్ర ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం , వైద్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా.విజయశ్రీ, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.కేఎల్.సుబ్రహ్మణ్యం, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డా.బెనేడిక్ట కోఇల్హో, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా



కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అభివృద్ధికి జిల్లా యంత్రాంగం నుంచి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ లను జిజిహెచ్ సూపరింటెండెంట్, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్, అడ్మినిస్ట్రేటర్ తదితరులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కార్డియాలజిస్ట్ డా.సుభాష్ చంద్రబోస్, డిసిహెచ్ఎస్, డాక్టర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తచెరువు రోడ్లకు మహర్దశ

### – కొత్తచెరువులో రూ.2 కోట్లతో రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం

**కొత్తచెరువు, మేజర్ న్యూస్:** కొత్తచెరువు రోడ్లకు మహర్దశ మార్కెట్ యార్డ్ నుంచి సందీప్ థియేటర్ వరకు నాలుగు రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి. పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండలంలో ప్రధాన రహదారి అయిన పుట్టపర్తి ధర్మవరం రోడ్డు రాకపోకులకు తీవ్ర అంతరాయం ఏర్పడడంతో ప్రజలు వాహనదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తచెరువు ప్రజలు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, గారి దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే ప్రభుత్వంతో చర్చించి రెండు కోట్ల రూపాయల నిధులను మంజూరూ చేయించి తక్షణమే పనులు చేపట్టాలని టెంకాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి రోడ్డు వైండింగ్ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్ రామకృష్ణ, రాష్ట్ర టిడిపి నాయకులు సాలగ్ గారి శ్రీనివాసులు, మహిళా నాయకురాలు



మాధవి, భాగ్య, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, కొత్తచెరువు చెరువు సంఘం అధ్యక్షులు నవీన్ కుమార్, మండల నాయకులు కార్యకర్తలు మహిళలు అధికారులు పాల్గొన్నారు.

# మంచి ఆహారంతోనే హృదయానికి ఆరోగ్యం

### – అధిక బరువు గుండెకు బరువు – మెడికల్ కళాశాలలో ఘనంగా వరల్డ్ హార్ట్ డే

**అనంతపురం, మేజర్ న్యూస్ :** ప్రపంచ హృదయ దినను పురస్కరించుకొని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కార్డియాలజీ విభాగాధిపతి డాక్టర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎం విజయశ్రీ, సూపరింటెండెంట్ ఆచార్య డాక్టర్ కె ఎల్ సుబ్రహ్మణ్యం, డిప్యూటీ సూపరిఇంటెండెంట్ ఆచారి డాక్టర్ బెనెడిక్ట్ హాజరై వైద్య విద్యార్థులు నర్సింగ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విపరీతమైన మానసిక ఒత్తిడి, మధుమేహం,ధూమపానం, అధిక బరువు, సమతుల్యత లేని ఆహారం, జంక్ ఫుడ్స్, కనీస వ్యాయామం లేకపోవడం, డిప్రెషన్ లాంటివి హృదయం ఆరోగ్యం పై అత్యంత ప్రభావం చూపి హార్ట్ స్ట్రోక్స్ కు కారణమవుతున్నాయని, ప్రతిరోజు గంటసేపు వ్యాయామం చేయడం, యోగ, ధ్యానం, మంచి ఆలోచనలు కలిగి ఉండడం, బరువును అదుపులో ఉంచుకోవడం, కాయగూరలు ఆకుకూరలు ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవడం, మంచి మానవ సంబంధాలు కలిగి ఉండడం చేస్తే హృదయ రోగాలను దూరం చేస్తాయని తెలిపారు. తర్వాత అతిథులు లాంఛనంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించగా సమాజంలో అందరికీ అర్థమయ్యే విధంగా




స్లోగన్లతో, ప్లకార్డులతో మెడికల్ కళాశాల నుంచి ప్రారంభించి సప్తగిరి సర్కిల్ వరకు తిరిగి మెడికల్ కళాశాలకు ర్యాలీని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్టు డాక్టర్ సుభాష్ చంద్రబోస్, డాక్టర్ గణేష్, వైస్ ప్రిన్సిపాల్ లు డాక్టర్ షారోన్ సోనియా,డాక్టర్ శంషాద్ బేగం, డాక్టర్ తెలుగు మధు, డాక్టర్ శంకర్,డిప్యూటీ ఆర్ ఎం ఓ డాక్టర్ హేమలత, హెచ్ ఓ డి లు డాక్టర్ భీమసేన చారి, డాక్టర్ భాస్కర్, డాక్టర్ వేముల శ్రీనివాసులు, డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ రవి కుమార్, డాక్టర్ శాంతి రెడ్డి, డాక్టర్ శివ శంకర్ నాయక్, డాక్టర్ పద్మ శ్రావణి, డాక్టర్ రవితేజ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు, హెల్త్ ఎడ్యుకేటర్ రామన్న పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే కందికుంట

కదిరి, మేజర్‌న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్‌గా శ్యాంప్రసాద్‌ను ఇటీవల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టడంజరిగింది. సోమవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలోని కలెక్టరేట్‌ను నందు కలెక్టర్ శ్యాంప్రసాద్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కలిశారు. బాధ్యతలు చేపట్టిన కలెక్టర్‌కు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం కదిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో ఎమ్మెల్యే చర్చించారు.



# ప్రజా సంక్షేమమే మా లక్ష్యం

**- సమస్యల పరిష్కారానికి అధికారులు శీఘ్రం చర్యలు తీసుకోవాలి**
**- ప్రతి శాఖా గ్రామస్థాయిలో పనిచేయాలి**
**సమీక్షా సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్.**



**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి దిశగా విస్తృత స్థాయి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రూరల్ వాటర్ సప్లై శానిటేషన్, జల్ జీవన్ మిషన్, విద్యుత్ మైనింగ్, ఇరిగేషన్, హౌసింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు అత్యంత ప్రాధాన్యత కలిగిన పథకాలను వేగవంతంగా అమలు చేసి, ముఖ్యంగా తాగునీరు, మౌలిక సదుపాయాలు, విద్యుత్ సరఫరా, మైనింగ్ రెవెన్యూ మరియు ఇరిగేషన్ ట్యాంకుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాల వల్ల ధర్మవరం ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ముఖ్యంగా గృహ నిర్మాణాలలో ప్రజల స్వప్న గృహాలను జగన్ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. సమావేశంలో వివిధ శాఖల పురోగతి, అడ్డంకులు, సమస్యలను మంత్రి విపులంగా అడిగి తెలుసుకున్నారు. రూరల్ వాటర్ సప్లై శాఖ నివేదిక ప్రకారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో మొత్తం 208 హ్యాబిటేషన్లు, 1.82 లక్షల జనాభాకు తాగునీరు సరఫరా అవుతోందని, సిపిడబ్ల్యూఎస్, పిడబ్ల్యూఎస్/ఎంపీడబ్ల్యూఎస్, డిపి స్కీములు, హ్యాండ్‌పంపులు ఓఎచ్ఎస్ఆర్ , జిఎల్ఎస్ఆర్ ద్వారా నిరంతర సరఫరా జరుగుతోందని అధికారులు వివరించారు. కొత్తగా అమలులోకి వచ్చిన 2024 ఉచిత ఇసుక విధానం కింద నాలుగు డి-సిల్టేషన్ పాయింట్ల ద్వారా టన్నుకు రూ. 210 చొప్పున ఇసుక సరఫరా జరుగుతోందని వివరించారు. ఇరిగేషన్ శాఖ నివేదికలో నియోజకవర్గంలో ఉన్న 85 మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల్లో 36 ట్యాంకులు నీటితో నిండగా, 7212 ఎకరాలకు సాగునీరు అందుబాటులో ఉందని తెలియజేశారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల పూర్తిగా కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# పేద యువతి వైద్య చికిత్సల కోసం ఆర్థిక సహాయం

**-ముందుకొచ్చిన మదీనా మసీదు కమిటీ**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని మారుతీ నగర్ చెందిన ఓ ముస్లిం ఆరోగ్య చికిత్సల కోసం ధర్మవరం మదీనా మసీదు కమిటీ తమ వంతు ఆర్థిక సహాయం అందజేసింది. ధర్మవరం పట్టణం మారుతి నగర్ లో నివసిస్తున్న నిరుపేద కుటుంబం పెయింటర్ అల్తాఫ్ బాష ఫర్జానా భాను.దంపతుల కుమార్తె షేక్ షబీనా తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలిసిందే. 20 ఏళ్ల వయసు గల షేక్ షబీనాకు 80% లివర్ డ్యామేజ్ కావడంతో ప్రస్తుతం బెంగళూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతోంది. వైద్యులు లివర్ ట్రాన్స్ఫరింగ్ కు దాదాపు రూ. 20 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు పేర్కొన్నట్లు తల్లిదండ్రులు తెలిపారు. అంత డబ్బు పెట్టుకోలేని ఆ పేద కుటుంబం చిన్నారిని డిశ్చార్జ్ చేసుకుని ధర్మవరం తీసుకొచ్చారు. విషయం తెలుసు కున్నపట్టణంలోని స్థానిక మదీనా మసీదు కమిటీ ముతవల్లి నాగూర్ హుస్సేన్ మరియు కమిటీ సభ్యులు అల్తాఫ్ భాష ఇంటికి వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న షేక్ షబీనా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా తమ మసీదులో ముస్లింలంతా ఆ కుటుంబానికి పాస్టర్ గా నిలవాలని నిర్ణయిం చారు. అందులో భాగంగా అందరి సహకారంతో వసూలైన 41.600/-రూపాయల నగదును సోమవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలోనాగూర్ హుస్సేన్, ఎన్.అల్తాఫ్, సలీం ఖాన్. సయ్యద్ ఈనాయతుల్లా. షేక్షావలి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తాం : వైస్సార్సీపీ నేతలు

**- కూటమి ప్రభుత్వ అరాచకాలు, అన్యాయాలను డిజిటల్ బుక్ లో నమోదు చేయండి...**
**-గత వైయస్సార్ సీపీ పాలనలో విద్య, వైద్యంకు పెద్దపీట..**
**-నేడు కుట్రలకు కేరాఫ్ గా కూటమి ప్రభుత్వం...**
**-వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి**
**- డిజిటల్ బుక్‌తో కార్యకర్తలకు భరోసా..**
**నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, పరిశీలకులు యల్.ఎం.మోహన్ రెడ్డి**

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో 'వైఎస్సార్‌సీపీ డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్'ను జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి, నియోజకవర్గ సమన్వయకర్త డా. సాకే శైలజానాథ్, నియోజకవర్గ పరిశీలకులు ఎల్.ఎం. మోహన్‌రెడ్డి, నేతలు, కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ. అన్యాయాలపై ప్రశ్నించినందుకు కేసులు పెట్టినా భయపడాల్సిన అవసరం లేదన్నారు. వెంటనే డిజిటల్ బుక్‌లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. నమోదు చేసిన సమస్యలు నేరుగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి వెళ్తాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వ్యవస్థలు దెబ్బతిన్నాయని అన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న ప్రతి ఒక్కరిని చట్టం ముందు నిలుపుతాం. మన ప్రభుత్వం విద్య, వైద్యానికి కేరాఫ్ అయితే కుట్రలకు కేరాఫ్ గా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది. కూటమి అరాచక పాలనను సమిష్టిగా ప్రజల్లోకి తీసుకెళ్తూ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. డా. సాకే శైలజానాథ్ మాట్లాడుతూమాజీ ముఖ్యమంత్రి ్డిని విమర్శించే స్థాయి హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణకు లేదన్నారు. చంద్రబాబు చెంత చేరి నందమూరి తారకరామారావుకు చెడ్డ పేరు తెచ్చే విధంగా ప్రవర్తించడం సరికాదన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని చెప్పారు. ఆయన అడుగుజాడల్లోనే జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలతో ప్రజలకు మేలు చేశారని అన్నారు. కానీ కూటమి ప్రభుత్వం మాత్రం కక్షపూరిత చర్యలకు పాల్పడుతోందని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో 6 మండలాలకు సంబంధించిన మండల కన్వీనర్లు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ కమిటీ సభ్యులు వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.





## రేషన్ పంపిణీలో
# ఇక అక్రమాలకు తావు ఉండదు..

**ప్రతి ఒక్కరికి స్మార్ట్ రేషన్ కార్డులు అందాలి..**
**రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన..**



**రామగిరి మేజర్ న్యూస్:** రేషన్ పంపిణీలో ఇక అక్రమాలకు తావు ఉండదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురంలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు, రేషన్ డీలర్లు, అధికారులు పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్తూ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కొత్త రేషన్ కార్డులు తీసుకోవాలని సూచించారు. వీటిని అందించే బాధ్యత డీలర్లదేనన్నారు. గతంలో రేషన్ పంపిణిలో అనేక అక్రమాలు జరిగేవని ఇకనుంచి ఇలాంటి వాటికి తావు ఉండదని ఆమె స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తామని... గత ప్రభుత్వంలో లాగా పార్టీలు చూసే పరిస్థితి ఉండదని తెలిపారు.

# సరస్వతి దేవి అలంకారంలో ఎల్లమ్మ అమ్మవారు..

**అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే పరిటాల సునీత...**



**రామగిరి మేజర్ న్యూస్:** దేవీ నవరాత్రులు దసరా ఉత్సవాలలో భాగంగా రామగిరి మండలంలోని వెంకటాపురం గ్రామంలోని పరిటాల ఇలవేల్పు దైవం శ్రీ ఎల్లమ్మ అమ్మవారు సోమవారం శ్రీ సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చింది. ఈ సందర్భంగా పరిటాల సునీతమ్మ కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది..

# శోభాయమానంగా సరస్వతి దేవి అలంకరణ



**తాడిమర్రి మేజర్ న్యూస్ :** నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా, స్థానిక అమ్మవారి శాలలో కొలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి అలంకరణ భక్తులను విశేషంగా ఆకర్షించింది. నవరాత్రుల సందర్భంగా అమ్మవారు జ్ఞాన స్వరూపిణి అయిన సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని తెల్ల తామర పూలు, ముత్యాలు, మరియు బంగారు ఆభరణాలతో అత్యంత శోభాయమానంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ మాజీ కార్యనిర్వాహకులు ముంటి మడుగు శివరామయ్య మాట్లాడుతూ, "సరస్వతి దేవి అలంకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేశాం. ఈ కార్యక్రమంలో గాధంసేట్టి రమేష్ గుప్తా కుమారుడు గాధంసేట్టి ప్రణీత్ చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు ,అట్టలు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య మండల నాయకులు ముంటి మడుగు హర్ష వర్ధన్ , వినోద్ కుమార్ , శ్రావణ్ కుమార్ , వీరబొమ్మ నరేంద్ర , ప్రజ్వాల్ తదితరులు పాల్గొన్నారు

# పరిటాల శ్రీరామ్ చొరవ.. రైతుల సంబరాలు



**తాడిమర్రి, మేజర్ న్యూస్** పరిటాల శ్రీరామ్ ప్రత్యేక చొరవ కృషి ఫలితంగా, తాడిమర్రి మండలం, కునుకుంట్ల గ్రామంలో రైతులు నేడు రెండవ సంవత్సరం కూడా కాలువ (కెనాల్) నుండి తమ ఊరి కుంటకు నీటిని విడుదల చేసుకోవడం ద్వారా ఆనందోత్సాహాలు జరుపుకున్నారు. గతంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడిన రైతులు, వరుసగా రెండవ సంవత్సరం కూడా ఈ నీటి లభ్యతతో తమ పంటలకు భరోసా ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సంబరాల్లో రైతు నాయకులైన బద్రి యల్లప్ప, సదాశివ, వీరనారప్ప, చలపతి లు చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యల్లప్ప మాట్లాడుతూ, పరిటాల శ్రీరామ్‌కి మా గ్రామం తరపున ఎప్పటికీ రుణపడి ఉంటాం. ఆయన చొరవతోనే మా కుంట నిండుతోంది, అని కృతజ్ఞతలు తెలియజేశారు.

# శింగనమల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్‌గా శైలజ



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్:** శింగనమల మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గా బుక్కరాయ సముద్రం గ్రామానికి చెందిన చెందిన శైలజను నియామకం చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మార్కెట్ యార్డ్ చైర్మన్ గా ఇప్పటికే దండు శ్రీనివాసులును నియమించిన విషయం తెలిసిందే. వైస్ చైర్మన్ గా అవకాశమిచ్చిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో రేషన్ వ్యవస్థ మరింత పటిష్టం

## – మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి



తనకల్లు, మేజర్ న్యూస్ : రేషన్ పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయడానికి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు పంపిణీ చేయడం ప్రారంభమైంది. సోమవారం మండల కేంద్రం లోని రేషన్ దుకాణం నెం.6 వద్ద తహసిల్దార్ షాబుద్దీన్, ఎంపీడీవో రామానాయక్, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రేషన్ వ్యవస్థ అవ్యవస్థీ కృతమై బియ్యం పక్క రాష్ట్రాలకు అక్రమ రవాణా జరిగినట్లు విమర్శించారు. అయితే ప్రస్తుత సీఎం చంద్రబాబు నాయుడు, ఆధ్వర్యంలో రేషన్ పంపిణీలో సమూల మార్పులు తీసుకువస్తున్నారన్నారు. నాయకుల ప్రచార ఫోటోలు లేకుండా సాదాసీదాగా అధికారికంగా కార్డులు పంపిణీ చేయడం ప్రభుత్వ ఔన్నత్యాన్ని ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. తహశీల్దార్ షాబుద్దీన్ మాట్లాడుతూ మండలంలో 45 రేషన్ దుకాణాల కు సంబంధించి, 16,128 రేషన్ స్మార్ట్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డీలర్లకు, విఆర్ఓలను ఆదేశించారు. రేషన్ కార్డు లబ్దిదారులు ప్రతి ఒక్కరూ వారి, వారి రేషన్ షాపులలో స్మార్ట్ రేషన్ కార్డులు తీసుకోవాలని సూచిం చారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా మార్చుతాయన్నారు. కార్యక్రమంలో మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జునరావు, సి ఎస్ డి టి వెంకటరెడ్డి వీఆర్వో హబీబ్, నాయకులు మా భాష, దుగునేపల్లి శ్రీధర్ రెడ్డి, సునీల్, మాజీ ఎంపిటిసి రెడ్డప్ప రెడ్డి, మంజునాథ్, బాలప్ప, మాజీ సర్పంచ్ గోవిందు, మల్లెపూల రవి, రెడ్డి ఖాన్, విజయ్ కుమార్ గౌడ్, దస్తగిరి, ఫకీర్ సాబ్, పేపర్ మా భాష, లాలుసాబ్, ఓబులేసు, చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఓబులాపురం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



లేపాక్షి మేజర్ న్యూస్ : మండల పరిధిలోగల ఓబులాపురం గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు నరసింహ మూర్తి ఆధ్వర్యంలో రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా నరసింహమూర్తి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఒకే రేషన్ కార్డులు ఉండాలనే ఆలోచనతో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు అందులో భాగంగా మొట్టమొదటిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి ఇంటికి వెళ్లి రేషన్ కార్డును అందించాలనే కార్యక్రమం మొదలుపెట్టాడు అందులో భాగంగా మన గ్రామంలో ప్రతి ఇంటికి స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేస్తున్నము , 2024 సంవత్సరానికి మన దేశం అగ్రమిక ఎదగాలని సంకల్పంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని. ప్రజలంతా అభివృద్ధి చెందాలని ఆకాంక్షతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తుందని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు, రేషన్ షాప్ డీలర్ గంగరత్నమ్మ. పాల్గొన్నారు

# జిల్లా ఎస్పీ సతీష్ కుమార్‌ను కలిసిన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్‌న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లా ఎస్పీలను బదిలీ చేయగా.. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీగా సతీష్‌కుమార్‌ను నియమించడం జరిగింది. అందులో భాగంగానే సోమవారం జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్‌ను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఎస్పీ కార్యాలయం నందు మర్యాద పూర్వకంగా కలిశారు. బాధ్యతలు చేపట్టిన ఎస్పీకి ఎమ్మెల్యే కందికుంట శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీతో పలు విషయాలపై ఎమ్మెల్యే చర్చించారు.

# అర్హులైన వారికి భూ పరిహారం ఇవ్వాలని కలెక్టర్‌కు వైసిపి మండల కన్వీనర్ వినతి



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండలంలోని టేకులోడు పంచాయతీలో ఏపీఐఐసీ ద్వారా సేకరిస్తున్న భూములకు సంబంధించి పరిహారం మొత్తం అర్హులైన రైతులకు ఇవ్వాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ కు వైసిపి మండల కన్వీనర్ ఎస్. రామకృష్ణారెడ్డి వినతి పత్రం అందజేశారు. హిందూపురం నియోజకవర్గ సమన్వయకర్త టీఎస్ దీపిక వేణు రెడ్డి సూచనల మేరకు మండలంలో నెలకొన్న సమస్యలపై కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. టేకులోడు పంచాయతీలో కొంతమంది పినామీల పేరుతో భూములను పొంది వాటికి పరిహారం పొందే ప్రయత్నం చేస్తున్నారని కలెక్టర్ దృష్టికి ఆయన తీసుకెళ్లారు. అలాగే మండలానికి రెగ్యులర్ తాసిల్దార్ ఎంపీడీవో సబ్ రిజిస్టర్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఏడాదిగా మండలంలో ఇన్చార్జిల పాలన కొనసాగుతుందని వెంటనే రెగ్యులర్ అధికారులను నియమించాలని కలెక్టర్ ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. మహిళల హర్షం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని గేమే నాయక్ తాండ, టి.సదుం, తనకల్లు, బాలసముద్రం గ్రామా లలో సోమవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదా రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో కార్డులు అందించడం పట్ల కృతజ్ఞతలు తెలిపా రు. ఎన్నో సంవత్సరా లుగా రేషన్ కార్డు లేక ఇబ్బందులు పడిన తమకు సరికొత్తగా స్మార్ట్ కార్డులు అంద డం పట్ల మహిళలు హర్షం వ్యక్తం చేశారు.సర్పంచ్ మూడే కాంతమ్మ, మహిళా అధ్యక్షురాలు తోట సరోజమ్మ, షహనాజ్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ సోంపాలెం నాగ భూషణ చేతుల మీదుగా కార్డులు పంపిణీ చేశారు. కొత్తగా ముద్రించిన కార్డులు తెలుగులో ఇవ్వడం పట్ల పలువురు భాషా అభి మానులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభు త్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తన్న నాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, బూత్ కన్వీనర్ భాస్కర్ నాయక్, మునిస్వామి నాయక్, శివ నాయక్, హరి నాయక్, నరసిం హులు నాయక్, గోపాల్ నాయక్, తిరుపాల్ నాయక్, మాజీ సర్పంచ్ గోవిందు, క్లస్టర్ ఇన్చార్జి పీజీ మల్లి కార్జున, జనసేన సీనియర్ నాయకుడు కొట్టి అశ్వర్థ కుమార్, మండల కన్వీనర్ కేవీ రమణ, మల్లెపూల రవి, సింగల్ విండ్ ప్రెసిడెంట్ వెంకట రమణ, వార్డు మెంబర్ దామోదర, విజయ్ కుమార్ గౌడ్, కుళ్లా యప్ప, చంద్రప్ప, రమణమ్మ, వీఆర్వోలు హాబీబ్, నజీర్, పంచా యతీ సిబ్బంది పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొత్తచామలపల్లి షాప్ నంబరు 35 లో సోమ వారం చిలమత్తూరు జనసేన మండల కన్వీనర్ చిన్న ప్రవీణ్ ఆధ్వర్యంలో పౌర సరఫరాల శాఖ జారీ చేసిన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్దిదా రులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్ మాట్లా డుతూ గత ప్రభుత్వం పంపిణీ చేసిన రైస్ కార్డులు నాణ్యత లోపంతో వారి ఫొటోలతో పార్టీ జెండా రంగులతో పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాగా ఎలాంటి పార్టీ రంగు లు ఫొటోలు లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిహ్నంతో పర్మనెంట్ డిజిటల్ స్టాక్షర్ తో రూపొందించి ప్రజలకు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపి, సీనియర్ నాయకులు లక్షినారాయణ యాదవ్, తాగునీటి సంఘం అధ్యక్షుడు విశ్వనాథ్ రెడ్డి, చంద్ర, ప్రవీణ్ రెడ్డి, సంజీవరాయనపల్లి అంజినేయలు, చంద్రారెడ్డి, జనసేన నాయకులు దండు రమేష్, డీలర్ ప్రసాద్, జగదీశ్ వినోద్, ప్రవీణ్ కుమార్, ఆదినా రాయణప్ప, రామ చంద్రప్ప, చిలమ త్తూరు సచివాలయం 3 సెక్రెటరీ భారత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



అమడగూరు, మేజర్ న్యూస్ : మండలంలో మహిళల కోసం నిర్వహిస్తున్న ప్రత్యేక వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని వైద్యా ధికారిని అపర్ణ, ఐసిడిఎస్ సూప ర్వైజర్ గంగాదేవి లు తెలిపారు. మండల పరిధిలోని కసముద్రం గ్రామ సచివాల యంలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ ఈ పథకం ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క మహిళ పూర్తిగా ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది, ఐ సి డి ఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రధానంగా మహిళల్లో రక్తహీనత, శిశు సంరక్షణ, పోషకాలు, పౌష్టికా హారం, పరిశుభ్రత వంటి ఆరోగ్య సూత్రా లపై అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలిపారు. నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో సిహెచ్ఓ బాబా ఫక్రుద్దీన్, వైద్య సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రెచ్చిపోతున్న ట్రాన్స్ఫార్మర్ దొంగలు



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో బలిజపేట సమీపాన జగనన్న కాలనీలో రాత్రి 3 విద్యుత్ ట్రాన్స్ఫర్ నందు కాపర్ 90 కేజీలు తొలగించి, కాపర్ వైర్ ను దొంగలు దోచుకెళ్ళారు. వీటికి కళ్లెం వేయకపోతే మరిన్ని విద్యుత్ ట్రాన్స్ఫర్లు దొంగలించే అవకాశాలు మెండుగా ఉన్నాయని మండల ప్రజలు వాపోతు న్నారు. రైతులు అప్ర మత్తంగా ఉండి వారి పైన దృష్టి సారించి సమాచారం అందించాలని పోలీసులు రైతులను కోరుతున్నారు.

# సరస్వతి దేవిగా దర్శనమిచ్చిన కన్యక పరమేశ్వరి అమ్మవారు



కదిరి,మేజర్ న్యూస్ : దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పట్టణంలోని వాసవి మాత ఆలయంలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. చదువుల తల్లి సరస్వతి దేవిని చర్చించుకుంటే విద్య తోపాటు ఉపాధిలోను అమ్మవారి ఆశీస్సులు ఉంటాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ సందర్భంగా అమ్మవారీ విశేషాలనుకరణ భక్తులని ఆకట్టుకుంది. మహిళా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది.

# సరస్వతి దేవి అలంకరణలో మల్లాలమ్మ అమ్మవారు

కదిరి, మేజర్ న్యూస్:పట్టణ సమీపంలోని కుమ్మరవాండ్లపల్లి వద్ద మల్లాలమ్మ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సోమవారం రాత్రి సరస్వతి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.



అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరణ గావించి సరస్వతి దేవి గా మల్లాలమ్మ అమ్మవారు భక్తులకు కానువిందు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రజారోగ్యానికి పెద్దపీట

## - రూ.67 లక్షలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - మంత్రి సత్యకుమార్ యాదవ్

**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేయడం వల్లనే ఇప్పటివరకు వైద్యం తీసుకున్న వారందరికీ రూ. 6.31 కోట్లు విలువైన చెక్కులను అందించిన ఘనత మనదేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి మరియు ధర్మవరం నియోజకవర్గ శాసనసభ్యులు సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..... ధర్మవరం నియోజకవర్గానికి చెందిన 102 మంది లబ్ధిదారులకు రూ.67 లక్షల విలువ గల చెక్కులు పంపిణీ చేశామని తెలిపారు. ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం చూపుతున్న కట్టుబాటును గుర్తు చేస్తూ, పేదలు మరియు మధ్య తరగతి ప్రజలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నప్పుడు వారిపై భారంగా మారుతున్న వైద్య ఖర్చులు ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్ఓసిల ద్వారా ?5.63 కోట్లు లబ్ధిదారులకు అందించామని, ఇవాళ్టి పంపిణీ అయిన ?67 లక్షలతో కలిపి మొత్తం ?6.31 కోట్లు ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం ఖర్చు చేశామని వెల్లడించారు. ప్రజల ఆరోగ్యం, శ్రేయస్సు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, కూటమి ప్రభుత్వం ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ప్రతి అడుగూ వేస్తోందని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలతో సంబంధం ఉన్న ఆరోగ్యరంగానికి ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు సమర్థవంతంగా, సానుకూల ఫలితాలను ఇచ్చే విధంగా వినియోగిస్తున్నామని, ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం తన కర్తవ్యం అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కార్యాలయం ఇన్చార్జి హరీష్ బాబు, రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు, పోతుకుంట రాజు, సాకే ఓబులేసు పాల్గొన్నారు.



# నూతన స్మార్ట్ రేషన్‌కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**కదిరి, మేజర్‌న్యూస్ :** నిత్యావసర వస్తువులు సక్రమంగా పంపిణీ జరగాలని, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రోడ్లపై సరుకులు పంపిణీ చేశారని, వాహనం ఎప్పుడు వస్తుందో..పోతుందో తెలియని పరిస్థితి అని, ఈ పరిస్థితి మారాలని భావించి నూతన స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేయడం జరుగుతోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. సోమవారం పట్టణంలోని 3వార్డు నందు కదిరి ఆర్డీఓ ఎన్‌వీఎస్ శర్మ అధ్యక్షతన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టగా... ఉఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హాజరై.. లబ్ధిదారులకు నూతన కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడు తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రేషన్‌కార్డు దారులకు సరుకులు సక్రమంగా అందాలని, డిజటలైజేషన్ పద్దతి ద్వారా ఈ స్మార్ట్ కార్డులు అందిస్తున్నారని, గతంలో కేవలం బియ్యం మాత్రమే ఇచ్చేవారని, ఈ పద్దతి మారాలని పేదలకు 24/7 నిత్యావసర సరుకులు ఇవ్వాలని రేషన్ డీలర్ల ద్వారా నిత్యావసర వస్తువులు ఇవ్వడం జరుగుతోందన్నారు. ప్రస్తుతం బియ్యంతోపాటు చక్కెర, కందిపప్పు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే చైర్మన్ దిల్షాదున్నీసా ను ఎమ్మెల్యే అభినందించారు. చైర్‌పర్సన్ కన్నడ, ఉర్దూ మాట్లాడుతుందని, అలాగే తెలుగు మాట్లాడడం నేర్చుకోవడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని, మీరుకూడా చైర్‌పర్సన్‌లా మీ కుటుంబాలు అభివృద్ధికి ముందుండాలని తెలిపారు. సమావేశంలో తహశీల్దార్ మురళీక్రిష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ దిల్షాదున్నీసా, స్వచ్ఛ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్‌భాను, జనసేన ఇన్‌చార్జ్ భైరవప్రసాద్, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు బండారు మనోహర్‌నాయుడు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



# అనంతలో కిలాడీ లేడీ.!! నిత్య పెళ్లికూతురు

## ఇప్పటికే ఐదు పెళ్లిళ్లు చేసుకుని పెళ్లి కొడుకులను నిలువునా ముంచిన కిలాడి లేడి!!

## బుధవారం రోజు పెళ్లి!! గురువారం బంగారం, డబ్బు తీసుకుని పరారీ!!

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురానికి చెందిన అబ్బాయి పొద్దుటూరు కు చెందిన అమ్మాయి మధ్యవర్తుల సాయంతో వివాహం నిశ్చయమైంది పెద్ద మనుషుల సమక్షంలో పెళ్లి చేసుకున్నారు పెళ్లి చేసుకుని అత్తారింటికి వచ్చిన పెళ్లికూతురు మరుసటి రోజే పెళ్ళికొడుకు పెట్టిన ఐదు తులాల బంగారం ఒకటిన్నర లక్ష నగదు తీసుకొని పరారీ అయింది. దీంతో బాధితుడు లబోదిబో,మన్నాడు. పెళ్లికూతురు పరారీ కావడంతో స్పందన కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులను సంప్రదించాడు ఇన్చార్జి డిఎస్పి మహబూబ్ బాషా మూడో పట్టణ పోలీస్ కు ప్రిఫర్ చేశారు. వివరాల్లోకెళ్తే, వారం రోజుల క్రితం పొద్దుటూరు కు చెందిన భవాని అనంతపురానికి చెందిన వెంకటేష్ కు పెద్దల సమక్షంలో



గత బుధవారం ప్రొద్దుటూరు సమీపంలోని ఎర్రగుంట్ల సాయిబాబా గుడిలో వివాహమైంది గురువారం అనంతపురం కి మరులు పెండ్లి సందర్భంగా వచ్చారు వధువు మెడలో ఐదు తులాల బంగారము వరుడు వెంకటేష్ ఇచ్చాడు అనంతపురం బస్టాండ్ కి వచ్చిన మరుక్షణం కూల్ డ్రింక్ తాగుతాను అని చెప్పి వధువు భవాని , పారిపోయింది, మధ్యవర్తులను విచారించిన పెళ్లి పెద్దలను విచారించిన భవాని జాడ మాత్రం తెలియలేదు ఆ వివాహం తెలిసిన వారి బంధువులు ఇప్పటివరకు వధువు ఇలాగే చేసిందని డబ్బులు తీసుకొని బంగారం తీసుకొని పరారీ అయిందని తెలియజేశారు దీంతో సోమవారం రోజు జిల్లా ఎస్పీని ఆశ్రయించారు బాధితులు వెంకటేష్ ఇంచార్జి డిఎస్పి మహబూబ్ బాషా బస్టాండ్ సమీపంలో సంఘటన జరిగిన దృష్ట్యా, మూడో పట్టణ పోలీస్ స్టేషన్కు ఫిర్యాదును రెఫర్ చేశారు. బుధవారం నుంచి ఇప్పటివరకు కన్నీటి పర్యంతమవుతున్నామని వరుడు వెంకటేష్ ఆవేదన వ్యక్తం చేశారు తమ తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివాహమైన మరుసటి రోజే, వధువు మోసం చేసి పారిపోవడం పై ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని ఇలా ఇంకొకరు మోసం జరగకుండా చూడాలని వధువుపై చర్యలు తీసుకోవాలని కన్నీటి పర్యంతమయ్యాడు వరుడు వెంకటేష్ పూర్తిస్థాయిలో పోలీసులు విచారణ చేస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

సూర్య
www.suryaa.com
వాక్ ఇన్ ఇంటర్వ్యూ..
సబ్ ఎడిటర్లు కావలెను..
తెలుగు భాషపై పట్టుండి..
కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉన్న
సబ్ ఎడిటర్లు కావలెను.. సీనియార్టీకి మొదటి ప్రాధాన్యత
కల్పించడం అయినది..
సంప్రదించండి..
రీజినల్ మేనేజర్,
6301107116
నేటి దినపత్రిక సూర్య,
స్థానిక కార్యాలయం,
ఆదిమూర్తినగర్, లిటిల్ ఫ్లవర్
స్కూల్ వద్ద, అనంతపురము

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
ఎన్‌పీ కుంట

# హెచ్ఆర్ఏజె ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ కు అందిన ఫిర్యాదు మేరకు గుంతకల్లు పట్టణానికి చెందిన సయ్యద్ రియాజ్ భాషా ఖాద్రి గుంతకల్లు రూరల్ మండలంలో ఇంతవరకు గవర్నమెంట్ ఖాజీ గా ఎవరూ లేనందున ఈ ఖాజీ పోస్టుకు చదువులు అర్హతలు అన్నీ ఉన్నందున ఈ పోస్టు కావాలని రియాజ్ ఖాద్రి గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాంని సంప్రదించడం జరిగింది. ఎమ్మెల్యే కూడా సానుకూలంగా పరిశీలించి మీకు రూరల్ ఖాజీగా నియమిద్దామని చెప్పి, ఎమ్మెల్యే లెటర్ హెడ్ కూడా ఇవ్వడం జరిగినది. ఆయన ఇచ్చిన లెటర్ ను, రియాజ్ ఖాద్రి చదివిన సర్టిఫికెట్లను జతపరిచి వాక్ బోర్డ్ కార్యాలయంలో ఇవ్వడం జరిగినది. వాక్ బోర్డు కార్యాలయం వారు వారి సర్టిఫికెట్లు, ఎమ్మెల్యే ఇచ్చిన లెటర్ హెడ్ ను వెరిఫికేషన్ చేశారు. మరల గుంతకల్లు ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ కు మరియు తహసిల్దార్ కార్యాలయానికి పరిశీలన కొరకు పంపడం జరిగినది. పోలీసు వారు క్లియరెన్స్ సర్టిఫికెట్ ను మంజూరు చేశారు. మండల అధికారులు వెరిఫికేషన్ చేసి మైనారిటీ కార్యాలయానికి పంపడం జరిగినది. కానీ మండలాధికారులు ఇంతవరకు ఈ ఖాజీ పోస్ట్ గురించి, రియాజ్ ఖాద్రి గురించి మైనారిటీ వారికి ఏమి పంపారో ఇంతవరకు రియాజ్ ఖాద్రి కి వివరణ ఇవ్వలేదు. సంబంధిత అధికారులను అడిగిన ఎవరు స్పందించడం లేదు కావున హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ఫర జస్టిస్ వారిని సంప్రదించడం జరిగినది. హ్యూమన్ రైట్స్ వారు అక్కడున్న శాసనసభ్యులతో మాట్లాడడం జరిగినది. శాసన సభ్యుల వారు కలెక్టర్ స్థాయి నుంచి ఏమైనా ఆర్డర్స్ తెచ్చుకుంటే మేము చేయగలము అని భరోసా గా చెప్పడం జరిగినది. కావున ఒక నిరుపేద జీవనోపాధి కొరకు పై విషయాలపై తమరు విచారించి అధికారులు మీద విచారణ చేసి నాకు తగిన న్యాయం చేయాలని కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందచేయడం జరిగినది. ఈ విషయమై కలెక్టర్ సానుకూలంగా స్పందించి త్వరలోనే తగు న్యాయం చేస్తానని చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్వీనర్ గుత్తా భాస్కర్ నాయుడు, అనంతపురం జిల్లా మహిళా అధ్యక్షురాలు చంద్రకళ రాయల్, జిల్లా మీడియా సెక్రెటరీ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ



**కంబదూరు, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్యాయానికి గురైన వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు అండగా నిలవడానికి డిజిటల్ బుక్'ను ఆవిష్కరించిన విషయం మీకు విధితమే. డిజిటల్ బుక్ ను క్షేత్ర స్థాయిలో కార్యకర్తలందరికీ చేరువ చేసే క్రమంలో భాగంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీ, రాష్ట్ర పీఏసీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య ఆదేశాల మేరకు కంబదూరు మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ములకనూరు తిమ్మరాయుడు, జడ్పీటీసీ నాగరాజు, ఎంపీపీ లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ ఎనుముల సోమశేఖర్, మండల రూరల్ కన్వీనర్లు హనుమంతరాయుడు, వడ్డే వెంకటప్ప మీడియాతో మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ 'డిజిటల్ బుక్ క్యూ ఆర్ కోడ్ ' గురించి వివరిస్తూ టిడిపి కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తల పై దౌర్జన్యం చేస్తు అక్రమ కేసులు నమోదు చేయిస్తూ దాడులకు పాల్పడుతు భయ భ్రాంతులకు గురిచేస్తున్నారు. అటువంటి వాటికి భయపడకుండా ఏ అధికారి, అనదికారి అయిన మనల్ని ఇబ్బంది పెట్టిన ఆ వారి పేరు మనకు జరిగిన అన్యాయం గురించి అందులో నమోదు చేసిన అనంతరం ఓటిపి వస్తుందని భవిష్యత్తులో మనపార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మనకు న్యాయం జరుగుతుందని క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ అనుబంధ విభాగాల నాయకులు, ఎంపీపీ, జడ్పిటిసి, టౌన్, రూరల్ కన్వీనర్లు, వైస్ ఎంపీపీలు, కో ఆప్షన్ మెంబర్, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని పలు విభాగాల అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పి మండల వైసిపి నాయకుల సమావేశం



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని కుందుర్పి మండలం జంబుగుంపల గ్రామంలో ఇటీవల జరిగిన సంఘ టనపై కళ్యాణదుర్గంలోని తన క్యాంపు కార్యాలయంలో మండల పార్టీ శ్రేణులతో కలిసి వివరాలు తెలుసుకుంటున్న కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాదినేని ఉమామహేశ్వర నాయుడు ఇందులో కుందుర్పి ఎంపీపీ కమల నాగరాజు, కుందుర్పి మండలం కన్వీనర్ హనుమంత రాయుడు, మాజీ రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ పాలాక్షి, మహేంద్ర, ఎస్ సి సెల్ తిప్పేస్వామి, మాజీ డీలర్ నాగరాజు, ఓబులపతి తదితరులు ఉన్నారు.

## రోడ్డు మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లు వేయండి



కుందుర్పి, మేజర్ న్యూస్ : కుందుర్పిలో స్థానిక పెట్రోల్ బంక్ నుండి కేజీబీవీ పాఠశాల వరకు రోడ్డు మలుపుల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని మాజీ జెడ్పిటిసి రాజ గోపాల్ ఆధ్వర్యంలో సోమవారం తహసిల్దార్ కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ జిల్లా నాయకులు ఆథావుల్లా, వడ్డిపాలెం ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ స్థల సమస్య పరిష్కారం

**కళ్యాణమండప నిర్మాణానికి లైన్ క్లియర్**

**కృతజ్ఞతలు తెలిపిన గుడికట్టు భక్తులు**




కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో నిత్యం పూజలు అందుకుంటున్న వీరభద్రస్వామి దేవాలయ స్థల సమస్య టిడిపి నేత ధర్మతేజ జోక్యంతో సోమవారం సమస్య పరిష్కారం అయింది. మండల కేంద్రంలో పెద్దకొండ సమీపంలో పురాతన వీరభద్ర స్వామి దేవాలయం ఉంది. నిత్యం పూజలందుకునే వీరభద్రస్వామికి ఆంధ్రానుండే కాకుండా కర్ణాటక నుండి అనేకమంది భక్తులు వస్తుంటారు. ే భక్తులకు అందుబాటులో ఉండే విధంగా ఆలయం పక్కనే ఉన్న దేవాలయస్థలంలో కళ్యాణ మండపం నిర్మించాలని ఓ మంచి ఆలోచన తట్టింది. ఆ స్థలంలో ఉన్న కుందుర్పి నివాసి స్థలాని కళ్యాణమండపం నిర్మాణానికి ఇవ్వటానికి నిరాకరించారు. దీంతో భక్తులు స్థానిక అధికారులతో పాటు దేవాదాయా అధికారులకు ఫిర్యాదు చేసిన సమస్య కొలిక్కిరాలేదు. స్థానిక నాయకులను కలిసి కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేందర్ బాబు దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్న దేవాలయ గుడికట్ట భక్తులు సోమవారం ఎమ్మెల్యే అల్లుడు టిడిపి ఇన్చార్జి నాయకులు ధర్మతేజ్ దృష్టికి సమస్య తీసుకెళ్లగా, స్థలంలో ఉన్న వ్యక్తులతో మాట్లాడి వారికి ప్రత్యానాయంగా ఐదు సెట్లుస్థలం ఏర్పాటు చేస్తామని దేవాలయానికి సంబంధించి అభివృద్ధి కోసం ఆస్థలాన్ని వదలాలని వారికి నచ్చజెప్పడంతో స్థల సమస్య పరిష్కారమైంది. వీరభద్రస్వామి దేవాలయం గుడికట్ట భక్తులు థాంక్యూ ధర్మతేజ అన్న అంటూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఎ రెన్యూవల్ చేయాలని ఆర్డీవోకు వినతి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఎ స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక పెన్షనర్స్ భవన్ లో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో మేధావులు, ఉద్యోగులు, పెన్షనర్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్నటువంటి వక్తలు మాట్లాడుతూ ఆర్డిటి సంస్థ అనంతపురం జిల్లాలోనే కాక రాయలసీమ ప్రాంతంలోనూ అలాగే తెలంగాణలోని మహబూబ్ నగర్ ప్రాంతంలో విద్య, వైద్యం, గ్రామీణ అభివృద్ధి, మహిళా సాధికారిత, పేదరిక నిర్మూలన మొదలైనటువంటి అనేక విషయాలలో లాభాపేక్ష లేకుండా చిత్త శుద్ధితో పని చేస్తోందని అలాంటి సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఎఫ్ఆర్సీఏ నిబంధనల పేరుతో అనుమతులను రద్దు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ఆర్డిటి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆసుపత్రులకు అనంతపురం జిల్లాలోని ప్రజలే కాకుండా చుట్టుపక్కల ఉన్నటువంటి రాష్ట్రాల నుండి కూడా నిత్యం వందలాది మంది రోగులు చికిత్స నిమిత్తం వస్తున్నారని కనుక ఆర్ డి టి సేవలు నిలిచిపోకుండా కేంద్ర ప్రభుత్వం సత్వరం ఎఫ్ సి ఆర్ అనుమతులు ఇవ్వాలని కోరారు. భారత దేశంలో రెండవ అతిపెద్ద కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాకు ఆర్ డి టి సేవలు వరప్రదాయమని అలాంటి సంస్థకు తక్షణం ఎఫ్ సి ఆర్ అనుమతులు ఇచ్చేలా కృషి చేయాలని వారు ఆర్ డి టి కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, పెన్షనర్స్, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## బూదిగుమ్మలో శ్రీ సరస్వతి అలంకారంలో అమ్మవారు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామ సమీపంలో ఉన్న బుదిగుమ్మ శ్రీ పద్మావతి వెంకటరమణ స్వామి ఆలయంలో పద్మావతి అమ్మవారు శ్రీ సరస్వతి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా పద్మావతి అమ్మవారికి సోమవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు వాసుదేవ స్వామి దేవిత మూర్తికి పట్టు వస్త్రాలు, సుగంధ పరిమాణాలతో అందంగా అలంకరించి శ్రీ సరస్వతి రూపంలో కొలువు తీర్చారు. అనంతరం అమ్మవారికి విశిష్ట పూజలు జరిపి, భక్తులకు అమ్మవారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకునే అవకాశం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. సోమవారం పూజా కార్యక్రమాలు చేయించిన ధర్మవరం పరాశర గోత్రం తిరునగిరి లక్ష్మీ నరసింహ దాసు భార్య అరుణకుమారి వారి కుటుంబ సభ్యులు (రామ సాగరంగ్రామం) సరస్వతి దేవి అధినేత్రి విద్య ఉంటేనే మానవజన్మ సార్ధకత అవుతుంది విద్య లేనివాడు కళ్ళున్న గుడ్డివాడుతో సమానం. ఆ విద్య ఉంటేనే అంతరిక్షంలో తిరుగొచ్చు. భూమండలమంతా చుట్టేయొచ్చు, జలాంతర్యామిలో కూడా పోయి రావచ్చు విద్య వలన ఆరోగ్యం ఐశ్వర్యం సకల సంపదలు రాజయోగాలు కలుగుతాయి. అందుకే ఆ విద్య చదువుల తల్లిని సరస్వతి దేవి మనస్ఫూర్తిగా పూజిద్దాం.

## శ్రీ సరస్వతి దేవి అలంకారంలో తగ్గుపర్తమ్మ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో వెలిసిన తగ్గుపర్తమ్మ శ్రీ మహా చండీ దేవి అలంకారంలో దర్శనమిచ్చారు. దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా తగ్గుపర్తమ్మ అమ్మవారకి సోమవారం తెల్లవారుజాము నుంచి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని అందంగా అలంకరించి శ్రీ మహా చండీ రూపంలో కొలువు తీర్చారు. అనంతరం మహిళా భక్తులు అమ్మ వారి కీర్తనలు, శ్లోకాలు చదివి వినిపించారు.

## బెలుగుప్పలో శ్రీ సరస్వతి అలంకరణలో అమ్మవారు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామంలోనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ మంజునాథ స్వామి ఆలయంలో, ఊరి మారెమ్మ ఆలయంలో, శ్రీ కొల్హాపూరి ఆలయం లో బెలుగుప్ప తాండలోని దుర్గాదేవి ఆలయం లో అమ్మవారు శ్రీసరస్వతి అలంకరణలో పూజలు అందుకున్నారు. శరన్నవరాత్రులలో భాగంగా సోమవారం అమ్మవారికి ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి హెూమాలు అనంతరం అమ్మవారికి శ్రీ మహా చండీ దేవి, శ్రీ కాళరాత్రి దేవి అలంకరణతో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కలు తీర్చుకున్నారు. విజయదశమి వరకు అమ్మవారికి రోజు ఒక్క అలంకరణతో దుర్గామాత పూజలు అందుకుంటారనీ, పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి మొక్కలు తీర్చుకోవాలని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం ఆర్డిటికు ఎఫ్‌సిఆర్‌ఏ రెన్యువల్ చేయాలి..



గుమ్మగట్ట ,మేజర్ న్యూస్ : గుమ్మగట్ట మండల కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం నందు సోమవారం తహసిల్దార్ రజక్ వ ఎంపీడీవో వి జయరాములు ఆర్ఐ రామాంజనేయులు డిప్యూటీ తాసిల్దార్ విజయలక్ష్మి వారికి కలగోడు బిటిపి వివిధ గ్రామ ప్రజలు ఉమ్మడి అనంతపురం జిల్లా బడుగు బలహీన వర్గాల పై చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు తిరిగి పొందాలంటే కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ ను రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామ ప్రజలు స్థానిక తాసిల్దార్ కువినతి పత్రం అందజేశారు. కేంద్ర ప్రభుత్వం అర్టిటి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ సేవలో. మూడు సంవత్సరాల క్షితం ఎఫ్ సి. ఆర్. ఫ్ సి ర్ ఏ మ రద్దు చేసింది.చేయడంతో జిల్లాలోని పేద ప్రజలు విద్యా వైద్య ఆరోగ్య ఉన్నాయా సంక్షేమ పథకాలు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక కార్యక్రమాల పట్టి గ్రామీణ ప్రాంతాల్లో ఉపాది అవకాశాలు మెరుగు పరచ పాత కీలకంగా ఉంది కాపున కేంద్ర ఎస్‌పిఆర్.ఏఫ్ సిర్ ఏ ని వెంటన్ రెన్యువల్ చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భవాని, రామాంజనేయులు, ఎస్ ఎస్ ఎల్ రాష్ట్ర కార్యదర్శి బిటిపి చిన్న కిష్టప్ప, పిడి వన్నూరప్ప, ఆర్ డిటిసిబిటి లు, లింగరాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఉద్యోగులను నిరాశపరిచిన అసెంబ్లీ సమావేశాలు

**– ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఉద్యోగుల ఆర్థిక బకాయిలపై అసెంబ్లీ సమావేశాలలో చర్చించి ఆమోదయోగ్యమైన పరిష్కారం దక్కుతుందని ఎదురుచూసిన ఉద్యోగులందరికీ అసెంబ్లీ సమావేశాలు తీవ్ర నిరాశ మిగిల్చాయని ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నల్లపల్లి విజయభాస్కర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నల్లపల్లి విజయ్ భాస్కర్ మాట్లాడుతూ.. దసరా కానుకగా పెండింగ్ లో ఉన్న 4 కరువు భత్యాలల్లో కనీసం రెండు అయినా ఇస్తారని, 12వ పిఆర్సి కమిషన్ నియమించి ఉద్యోగులందరికీ ఇంటీరియం రిలీఫ్ ప్రకటిస్తారని ప్రభుత్వ ప్రకటన కోసం ఎదురు చూసిన ఉద్యోగులకు నిరాశ మిగిలిందని అన్నారు. అసెంబ్లీ లో ప్రకటించిన ఉద్యోగుల కరువుభత్యం మరియు 11 వ పిఆర్సీ బకాయిలు 12,119.77 కోట్ల రూపాయలను ఎప్పుడు చెల్లిస్తారో నిర్ణయం చెప్పకపోవడం సరైనది కాదన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ సంక్షేమ పథకాలను ఎన్నో వొత్తిళ్లను అధిగమించి ప్రజలకు చేరవేస్తున్న ఉద్యోగుల ఆర్థిక అవసరాలు తీర్చడంలో ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. గత ప్రభుత్వం ఇవ్వాల్సిన 27,000 కోట్ల ఆర్థిక బకాయిలలో ప్రస్తుత ప్రభుత్వం పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు దశల వారీగా బకాయిలు చెల్లించినప్పటికీ ఇంకా చాలా బకాయిలు అయిన గ్రాట్యూటీ, సరెండర్ లీవులు, పి.ఎఫ్, ఏపీ జి ఎల్ ఐ, మెడికల్ బిల్లులు పెండింగ్ లో ఉండడం వల్ల ఉద్యోగులు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అందరికీ ఆమోదయోగ్యం అయిన పెన్షన్ పథకం అమలు చేస్తామని చెప్పి ఇప్పటివరకు పాత పెన్షన్ అమలు పై నిర్ణయం ప్రకటించక పోవడం వల్ల ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉందన్నారు. రిఫరెన్స్ ఆసుపత్రులు ప్యాకేజి రేట్లు సరిగ్గా లేవని ఉద్యోగులకు హెల్త్ కార్డ్స్ ఉన్నప్పటికీ వైద్యం అందడం లేదని అన్నారు. సమగ్ర శిక్ష లో పనిచేసే ఉద్యోగులకు ఒకటిన్నర నెల జీతం పెండింగ్ లో ఉండడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. చాలీ చాలని జీతాలతో పని చేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయక పోవడం వల్ల చాలా ఇబ్బంది పడుతున్నారని వీళ్లందరికీ సంక్షేమ పథకాలు అమలు అమలు చేసేలా నిర్ణయం తీసుకోవాలని విజయ్ భాస్కర్ ప్రభుత్వాన్ని కోరారు.

## సిపిఎం ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలో 42 వ డివిజన్ లో ఆరవ రోడ్డులో సిపిఎం ఆధ్వర్యంలో ఐ మిత్రా విజన్ సెంటర్ సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఐ మిత్ర విజన్ సెంటర్ క్యాంపునకు సిపిఎం నగర కార్యదర్శి వి. రామిరెడ్డి, ఐ మిత్ర విజన్ సెంటర్ వ్యవస్థాపకాలు పులిపాటి గోపాల్, ఐ మిత్ర విజన్ సెంటర్, కో ఆర్డినేటర్ నాగరాజు తదితరులు హాజరై ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో వచ్చిన వారందరికీ కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి శుక్లాలు అవసరమైన పదిమందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తామని ఐ మిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులు అన్నారు. కంటి చూపు ఎంతో అవసరమని, ఆరోగ్యంతో పాటు కళ్ళ సంరక్షణకు ఆకుకూరలు, కూరగాయలు తినాలని, యోగ, వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ ఐమిత్ర విజన్ సెంటర్ నిర్వాహకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ రోజుల్లో వైద్యం చేయించుకోవాలంటే విపరీతంగా డబ్బులు ఖర్చు అవుతున్న సమయంలో ఐ మిత్ర విజన్ వారు ఈ విధంగా పేద ప్రజలకు సహాయపడటం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు జీవా, 42 డివిజన్ శాఖ కార్యదర్శి సోడాల వెంకటేష్ ,రజక వృత్తిదారుల సంఘం నాయకులు రామాంజనేయులు, లక్ష్మన్న పాల్గొన్నారు.



# బీసీ రక్షణ చట్టం అమలు చేసి తీరుతాం : ఎంపీ

**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీ రక్షణ చట్టం అమలు చేస్తుందని హిందూపురం పార్లమెంటు సభ్యులు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి లో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బీసీ సంఘాలు – కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన కుల జన గణన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టం తెచ్చే సమయంలో వాటిలో ఎలాంటి లోపాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించి చట్టాన్ని తీసుకొచ్చి పటిష్టంగా అమలు చేసి తీరుతామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కేంద్ర బలగాల ఆధ్వర్యంలో జరిపించాలని వైకాపా నాయకులు డిమాండ్ చేయడంపై పార్థసారథి స్పందిస్తూ గతంలో ఎప్పుడైనా స్థానిక సంస్థలు జరిగినప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర బలగాలను వినియోగించాయా అని ప్రశ్నించారు.చట్ట పరంగా, న్యాయపరంగా స్థానిక సంస్థల ఎన్నికలను నేర్పిస్తామన్నారు. గత 16 నెలల కాలంలో 2800 కోట్లు ఖర్చు చేసి హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా కుప్పం వరకు కృష్ణ నీటిని తీసుకువెళ్లామన్నారు. శ్రీ సత్యసాయి జిల్లాలోని మడకశిర ప్రాంతంలో పెద్ద ఎత్తున సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నామని, లేపాక్షి నాలెడ్జ్ హబ్ ప్రాంతంలో సేకరించిన భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆశించే కులాలుగా కాకుండా శాసించే కులాలుగా బీసీలు ఎందుకు తయారు కాకూడదని పార్థసారథి ప్రశ్నించారు. బీసీ కులాలలో చైతన్యం రావాల్సిన అవసరం ఉందని, అందరూ బాగా చదువుకొని అభివృద్ధి సాధించాలన్నారు. ఎన్టీ రామారావు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈ రాష్ట్రంలో స్థానిక సంస్థలలో బీసీలకు రిజర్వేషన్లు దక్కాయని, వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ రిజర్వేషన్లు 34 నుంచి 23 శాతానికి తగ్గించారన్నారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ కర్ణాటక



రాష్ట్రంలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 7 వరకు కుల గణన చేస్తామని అక్కడ సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నాడని, 420 కోట్ల ఖర్చుతో కుల గణన చేపట్టి ఎన్నికలకు వెళతామన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో 42% బీసీల జనాభా ఉన్నదని, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయించి ఎన్నికలు చేపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారని, ఆంధ్రప్రదేశ్ లో కుల జనగణన ఎందుకు చేపట్టాలని రామకృష్ణ ప్రశ్నించారు. రాయలసీమలో ముఖ్యంగా అనంతపురం, శ్రీ సత్య సాయి జిల్లాలో బీసీల జనాభా అధికంగా ఉందని, బీసీలలో ముఖ్యంగా కురుబ, యాదవ, బోయ, చేనేత కులాలకు మాత్రమే ఎమ్మెల్యే, మంత్రి పదవులు వస్తున్నాయని, కులగనన జరిగితే అన్ని కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎస్సీలలో కులగనన జరిగినందున మొన్న జరిగిన డీఎస్సీలో వారికి అధిక పోస్టులు దక్కాయని తెలిపారు. కులగనన జరిగితే తక్కువ జనాభా గల కులాలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు జగదీష్ తో పాటు, వేమయ్య యాదవ్, కేటి శ్రీధర్, హంపావతి గోవింద్ తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు మారాయి..
# ఉద్యోగ, ఉపాధ్యాయుల జీవితాలు మారేది ఎప్పుడు..?

**– రాష్ట్ర ఫ్యాప్టో కో చైర్మన్ జి.హృదయ రాజు**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారు 16 నెలల క్రితం కూటమి ప్రభుత్వం ఏర్పడింది. అయితే నేటి పాలకులు నాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీలు ఇప్పటికీ నెరవేరడం లేదు. ప్రభుత్వం వచ్చి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న నేటికీ ప్రభుత్వ పెద్దల తీయని మాటలు ఉద్యోగ ఉపాధ్యాయుల కడుపు నింపడం లేదు, ఉద్యోగ ఉపాధ్యాయుల కుటుంబాల్లో పండుగ రోజుల్లో కూడా ప్రభుత్వాల నుంచి ఎటువంటి ప్రయోజనాలు ఒనకోరడం లేదు. వెరసి ప్రభుత్వాలు మారాయిలు మా జీవితాలు మారేది ఎన్నడు అనేది రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధ్యాయుల పరిస్థితి. పాలకుల్లో కదలిక రావాలంటే ఉద్యమమే శరణ్యం అంటూ రాష్ట్ర ఫ్యాప్టో అక్టోబర్ 7 వ తేదీన విజయవాడలో జరుప తలపెట్టిన చలో విజయవాడ.. ఫ్యాప్టో పోరుబాట కార్యక్రమం విజయవంతం చేయాలని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున హాజరై ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని అనంతపురం జిల్లా ఫ్యాప్టో సన్నాహక సమావేశానికి రాష్ట్ర పరిశీలకులుగా విచ్చేసిన రాష్ట్ర ఫ్యాప్టో కో- చైర్మన్, రాష్ట్ర జేఏసీ కో- చైర్మన్ జి హృదయ రాజు పిలుపునిచ్చారు. అక్టోబర్ 4వ తేదీన అన్ని మండల కేంద్రాలు, నియోజకవర్గ కేంద్రాలలో ఫ్యాప్టో పోరుబాట పోస్టర్ల ఆవిష్కరణ, పాంప్లెట్స్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రచార కార్యక్రమాలు- ప్రెస్ మీట్ లు నిర్వహించాలని ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులకు మండల నియోజకవర్గాల బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ప్రచారాలతో హోరెత్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఫ్యాప్టో పోస్టర్లు- కరపత్రాల ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్. శ్రీనివాస నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, జిల్లా ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు పలు డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు. ఏకీకృత సర్వీసు రూల్స్ సమస్యను పరిష్కరించి విద్యాశాఖలో 72, 73, 74 జీవోలు అమలు చేయాలని, పంచాయతీరాజ్ యాజమాన్యంలో పెండింగ్ లో ఉన్న కారుణ్య నియామకాలు తక్షణమే చేపట్టాలన్నారు. కేంద్రమేమో నెంబర్ 57 ను అమలుపరుస్తూ 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకి పాత పెన్షన్ అమలు పరచాలి. సిపిఎస్ రద్దు చేయాలి, పాత పెన్షన్ పునరుద్ధరించాలని, ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుండి విముక్తి కలిగించాలన్నారు. 12వ వేతన సవరణ సంఘాన్ని నియమించి వెంటనే 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని, పెండింగ్ లో ఉన్న డి ఏ లు, సంపాదిత సెలవు బిల్స్ విడుదల చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు ఉపాధ్యాయులకి వెంటనే గ్రాటివిటీ కమిషన్ లీవ్ ఎన్కాష్మెంట్ ఇతర బకాయిలు చెల్లించాలని, ఎం టి ఎస్ ఉపాధ్యాయులని రెగ్యులరైజ్ చేయాలని, సి ఆర్ పి ల జీతాలు పెంచాలి. ఆంగ్ల మాధ్యమానికి సమాంతరంగా తెలుగు మాధ్యమాన్ని కూడా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 7వ తేదీ విజయవాడ నగరంలో ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర ధర్నా తరువాత కూడా ప్రభుత్వం దిగి రాకపోతే సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర జేఏసీ ని కలుపుకొని మరిన్ని ఉద్యమ కార్యాచరణతో ముందుకు వెళ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఫ్యాప్టో చైర్మన్ ఆర్.శ్రీనివాస నాయక్, సెక్రటరీ జనరల్ పురుషోత్తం, ఫ్యాప్టో జిల్లా సభ్య సంఘాల నాయకులు రాయల్ వెంకటేష్, రమణారెడ్డి, లింగమూర్తి,ఓబులేసు, లింగమయ్య, వెంకట రత్నం, రామాంజనేయులు, జయరాం రెడ్డి,అక్కులప్ప, రేహ్మాన్, సిరాజుద్దీన్, గోపాల్ రెడ్డి, జార్జ్, కుల శేఖర రెడ్డి, వెంకటసుబ్బయ్య, సూర్యుడు, మహమ్మద్ రఫీ, రవీంద్ర, వెంకటరెడ్డి,వజీర్ భాష,సూర్యనారాయణ,సరిత, నరసింహులు, లక్ష్మీనారాయణ,గట్టు నాగరాజు,హుస్సేన్ ఖాన్ పాల్గొన్నారు.





## టిడిపి నాయకుల ప్రత్యేక పూజలు

లేపాక్షి మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన లేపాక్షి లో వెలిసిన శ్రీ దుర్గా పాపనానేశ్వర దేవాలయంలో టిడిపి నాయకుడు మాజి ఎంపీపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం నాడు మూలా నక్షత్రం కావడంతో చదువుకునే విద్యార్థులు అందరూ ఉన్నత చదువులు చదవాలని ఉద్దేశంతో ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు , అదేవిధంగా లేపాక్షి ఆలయం వద్ద అన్నదానం కూడా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం డైరెక్టర్ జయప్ప, కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు మంగేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీటీ ఎఫ్ సిఆర్ఏ రెన్యువల్ ప్రాధాన్యతను కేంద్రానికి వివరించండి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలో పేదలకు ఆర్డిటి సంస్థ అందించిన సేవలను కేంద్రానికి వివరించి... ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ ప్రాధాన్యతను వివరించాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ కన్వీనర్ సాకే హరి మాట్లాడుతూ..1969 నుండి నేటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆర్డీటీ చేసిన సేవలు పేద ప్రజలు మరిచిపోలేరన్నారు.విద్య,వైద్యం, ఉపాధి,వ్యవసాయ క్రీడ రంగాల్లో కుల మతాలు చూడకుండా సేవలందించిన ఆర్డీటీకి కేంద్ర ప్రభుత్వం విదేశీ నిధులు ఆపడం బాధాకరమన్నారు.ఆర్డీటీ తరలిపోకుండా ఇప్పటికే వేలాదిమంది రోడ్లమీదకు వచ్చి ఆందోళన చేపట్టగా గ్రామ,మండల,నియోజకవర్గాల్లో వివిధ రూపాల్లో ఉద్యమాలు చేస్తూనే ఉన్నారన్నారు. ఆగస్టు రెండు గాంధీ జయంతి రోజు మౌన దీక్ష చేపడతామన్నారు. అక్టోబర్ 16 కర్నూలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వస్తున్నారని ఆర్డీటీ ఎఫ్ సి ఐఆర్ఏ రిజిస్ట్రేషన్ చేస్తామనే హామీ ఇప్పించాల్సిన బాధ్యత ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కుంటిమద్ది ఓబులేసు,మాల మహానాడు సుగుమంచి శ్రీనివాసులు,దివ్యాంగుల హక్కుల పోరాట సమితి హరినాథ్ రెడ్డి,ఐఎంఎం భాష,బేడ బుడగ జంగం అంజి,ఎరుకుల సంక్షేమ సంఘం ముసలన్న,ఆర్డీటీ అభిమాన సంఘం భీమ్ సేన రావు,గోవిందప్ప,చంద్రాయుడు,ఎస్సీ,ఎస్టీ జేఏసీ రామకృష్ణ,రాకెట్ల సూర్య, నారాయణ,శ్రీధర్,ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వైస్సార్సీపీ కార్యకర్తలు కోసం డిజిటల్ బుక్ ఈ క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరించిన మండల పరిషత్ అధ్యక్షులు

కూడేరు మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు ఉరవకొండ నియోజకవర్గం వై విశ్వేశ్వరరెడ్డి మాజీ శాసనసభ్యులు పి ఏ సి మెంబెర్ వారి సమక్షంలో అన్యాయానికి గురిఅవుతున్న వైస్సార్సీపీ కార్యకర్తలు కోసం రూపొందించిన డిజిటల్ బుక్ కోసం ఈ క్యూ ఆర్ కోడ్ ను ఆవిష్కరించిన కూడేరు మండల పరిషత్ అధ్యక్షులు యం నారాయణ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బైరెడ్డి రామచంద్రారెడ్డి ఈ కార్యక్రమం లో జిల్లా బీసీ సెల్ నాయకులు. తోపుదుర్తి రామాంజినేయులు నియోజకవర్గం సర్పంచ్ సంఘము అధ్యక్షులు రంగారెడ్డి పార్టీ జనరల్ సెక్రటరీ అవిలిగొండ చంద్రశేఖర్ కరుట్లపల్లి సర్పంచ్ ఓబుళమ్మ ముద్దలాపురం సర్పంచ్ ధనుంజయ జిల్లా వాలెంటీర్స్ విభాగం అధ్యక్షులు చోళసముద్రం ధనుంజయ ఎంపీటీసీ శివలాల్ రెడ్డి రైతు విభాగం సెక్రటరీ ఎదమల ఈశ్వరయ్య నియోజకవర్గం సెల్ అధ్యక్షులు కరుట్లపల్లి అక్కులప్ప బీసీ సెల్ సెక్రటరీ రామదుర్గం ఓబుళరెడ్డి మరుట్ల నాగరాజు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# అపరిష్కృత ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఫ్యాప్టో పోరు బాట




నల్లమాడ,మేజర్ న్యూస్ : అపరిష్కృత ఉపా ధ్యాయుల సమస్యలు పరిష్కారం లో భాగం గా ఫ్యాప్టో పోరాట కార్యక్రమం అక్టోబర్ ఏడో తేదీన విజయ వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఫ్యాప్టో ఉపాధ్యాయ సంఘాలకార్యవర్గ సభ్యులు మల్లు రఘునాథరెడ్డి తెలి పారు. రాష్ట్రంలోని 12 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు సన్నాహక సమావేశం శ్రీ సత్య సాయి జిల్లా ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరి ప్రసాద్ రెడ్డి అధ్య క్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావే శంలో పాల్గొన్న ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు మల్లు రఘునాథ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయడం, మెరుగైన పిఆర్సి, మధ్యంతర భృతి మంజూరు, సి.పి.ఎస్ రద్దు, ఆర్థిక బకాయిల చెల్లింపు, పెన్షనర్లకు కార్పొరేషన్ ఏర్పాటు వంటి హామీలు ఇచ్చి అధికా రంలోకి వచ్చి 16 నెలలు పూర్తయినా ఏ ఒక్క హామీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధిం చిన సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వం నిర్లిప్త ధోరణితో ఉందన్నారు. ప్రజల సంక్షేమంతో పాటు ఉద్యోగుల సంక్షేమం చూడడం కూడా ప్రభుత్వ బాధ్యత అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు దాదాపు 30 వేల కోట్ల ఆర్థిక బకాయిల చెల్లింపుపై ప్రభుత్వం రోడ్ మ్యాప్ ప్రకటించాలని కోరినప్పటికీ ఇంతవ రకు అరకొర కేటా యింపులు మాత్రమే చేశారన్నారు. సిపిఎస్ ఉద్యోగులకు మెరుగైన పెన్షన్ విధానం అమలు చేస్తామని హామీ ఇచ్చి కనీసం చర్చించే పరిస్థితి కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ మెమో 57 మేరకు 16 రాష్ట్రాలలో ఉద్యోగు లకు పాత పెన్షన్ వర్తింపచేస్తుండగా మన రాష్ట్రంలో 2003 డీఎస్సీ ఉపాధ్యాయులు, ఇతర ఉద్యోగులకు పాత పెన్షన్ వర్తింపుపై నిర్ణయం ప్రకటించలేదన్నారు. పదవీ విరమణ చేసిన మరుసటి రోజున ఉద్యోగులకు చెల్లిం చాల్సిన గ్రాట్యూటీ, కమ్యూటేషన్, ఈ.ఎల్ ఎన్కాష్మెంట్ తదితర పెన్షన్ సౌలభ్యాలను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. విద్యా రంగ, ఆర్థిక సమస్యలపై చర్చించి పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నా రు. సమావేశంలో ఫ్యాప్టో కార్యవర్గ సభ్యులు ఆర్.చంద్ర, బడా హరిప్రసాద్ రెడ్డి, షమిఉల్లా, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి గోపాల్, యస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, గోపాల్ నాయక్,పి డి అసోసియేషన్ రామకృష్ణ ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాధవ్, రామకృష్ణ, లక్ష్మి నారాయణ తదితర ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పాతూరు ఆసుపత్రిలో సమస్యలను పరిష్కరించండి - ఏఐవైఎఫ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం పాత ఊరు ఆసుపత్రిలో వైద్యం కోసం వచ్చే రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని... అందుకు అనుగుణంగా ఆసుపత్రిలో వైద్యులు, టెక్నీషియన్లు నియమించాలని.... అవసరమైన మందులు అందు బాటులో ఉంచాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఇన్చార్జి డాక్టర్ నవీన్ కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల ఆధారపడే స్థాయి పెరిగినా, మౌలిక వసతులు లేకపోవడం, సిబ్బంది కొరతతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర కార్యదర్శి శ్రీనివాస్, సురేంద్ర, అశోక్, కన్న, తేజ, సన్నీ పాల్గొన్నారు.

## సరస్వతీమాతగా దర్శనమిచ్చిన అమ్మవారు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : దసరా ఉత్సవాలలో భాగంగా 8వ రోజు సోమవారం అనంతపురం అశోక్ నగర్ శ్రీరామ సమేత సత్యనారాయణ స్వామి దేవాలయంలో మూల విరాట్ లకు కొబ్బరి అలంకరణ, ఉత్సవ విగ్రహాలకు శ్రీ సరస్వతి దేవి అలంకారం చేసినట్లు ఆలయ ప్రెసిడెంట్ అంబటి పణి రాజు, సానే వెంకట కృష్ణారెడ్డి, బయన్న గారి బద్రి తిరువీధుల జగదీష్, భూపాలం కిషోర్, జయం ప్రకాష్, సంతోష్, పట్టు చీరల రంగనాథ్ కమిటీ సభ్యులు తెలిపారు. నయన మనోహరంగా ఉన్న అమ్మవారిని దర్శించుకు నేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.



## ఎంపీడీవో జయరాములును సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు..




గుమ్మగట్ట మేజర్ న్యూ స్ : గుమ్మగట్ట మండల ఎంపీడీవో నూతనంగా నేపథ్యంలో వచ్చిన ఎంపీడీఓ విజయారాములను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి గోవిందు, తాలూకా కార్యదర్శి వన్నూరు స్వామిలుఎంపీడీవోను నాయకులతో కలసి ఘనంగా శాలవాలతో పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఎంఆర్పిఎస్ చేపడుతున్న కార్యక్రమాలకు సహకరించాలని విన్నపించారు. గ్రామాల్లో అణగారిన జాతులను పరిరక్షిస్తూ వారి హక్కుల కోసం పోరాటం చేస్తామని సహకారం అందించాలని కోరారు. కలుగోడు లింగరాజు తదితరులు పాల్గొన్నారు

## ప్రమాదవశాత్తు గోడ కూలి వ్యక్తి మృతి



అమడగూరు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఏ. కొత్తపల్లి బొబ్బిలి కోట గ్రామానికి చెందిన మంజుల వెంకట రమణ సోమవారం పాత భవనము పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తు భవన రాతి దూలం మీద పడటంతో వెంకట రమణ రెండు కాళు ళ, నడుము పడడం జరిగింది. స్థానికులు ప్రైవేటు వాహనం ద్వారా కదిరి ప్రైవేటు ఆసుపత్రికి తరలిం చగా అక్కడికక్కడే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతునికి ఒక కుమార్తె, భార్య ఉన్నారని, కుటుంబ సభ్యులు కుటుంబ పెద్దదిక్కు అకస్మా త్తుగా మరణించ డంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రంతికి గుర య్యారు. మృతుడు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లి తన భార్యను పోసించే వాడు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.


# శ్రీవారి బ్రహ్మోత్సవాల దృశ్యమాలిక



రథోత్సవంలో భాగంగా శ్రీవారికి పూజా కైంకర్యాలు






## స్వర్ణ రథోత్సవం





శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజైన సోమవారం సాయంత్రం 4 గంటలకు శ్రీవారు బంగారు తేరులో విహరిస్తూ, భక్తుల్ని తన కృపాకటాక్షాలతో అనుగ్రహించారు. దాసభక్తుల నృత్యాలతోను, భజనబృందాల కోలాహలం, మంగళ వాయిద్యాల నడుమ తిరుమాడ వీధులలో కడురమణీయంగా స్వర్ణరథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి స్వర్ణ రథాన్ని లాగారు.

తిరుమల
మేజర్‌న్యూస్








# వలస కార్మికుడి కుటుంబానికి కోటి రూపాయలు నష్టంహారం చెల్లించాలి

## విద్యుత్ కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యం వలస కార్మికుడు మరణం

అనంతపురం టౌన్ మేజర్ న్యూస్ : వలస కార్మికుడు మరణానికి కారకులైనటువంటి రాప్తాడు ట్రాన్స్కో ఏఈ ని డిస్మిస్ చేయాలని, కాంట్రాక్టర్ గోపాల్ పై చట్టపరమైన చర్యలు తీసుకోని,, మృతి చెందిన కార్మికుని కుటుంబానికి కోటి రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్ వి నాయుడు,, కోశాధికారి నాగమణి,, జిల్లా సహాయ కార్యదర్శి టి రామాంజనేయులు మాట్లాడుతూ సెప్టెంబర్ 20వ తేదీ రాప్తాడు మండలం అంఅంపాపురం సబ్ స్టేషన్ పరిధిలో హ%శీ% పాపురం సబ్ స్టేషన్ పరిధిలో. 33 కెవి లైన్ మరమ్మత్తులు కోసం కాంట్రాక్టర్ గోపాల్ ఎల్ సి తీసుకొని విద్యుత్ మరమ్మత్తుల పనులు చేస్తున్న గా వలస వచ్చినటువంటి కార్మికుడు ఎస్కే బసి ఏఈ నిర్లక్ష్యం వల్ల విద్యుత్ షాక్కు గురై 95% బాడీ పూర్తిగా కాలిపోవడం జరిగింది ఆరు రోజులు మృత్యువుతో పోరాడి హైదరాబాద్ అపోలో హాస్పిటల్ లో మరణించడం జరిగింది ప్రమాదానికి గురై తొమ్మిది రోజుల గడుస్తున్న నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి ఏఈ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరం వెంటనే మరణించినటువంటి షేక్ బషీ కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని నిర్లక్ష్యంగా వ్యవహరించినటువంటి ఏ ఈ ని డి స్మిచేయాలని లేనిపక్షంలో. తిరుపతి హెడ్ ఆఫీస్ దగ్గర ధర్నా కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బాల రంగయ్య,, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టీ ప్రసాదు సిఐటియు రాప్తాడు మండల నాయకులు పోతలయ్య, చెన్నప్ప బూసప్ప శంకర్ ఇమామ్ ఎర్రి స్వామి కాశయ్య సిద్ధూ ఇశ్రాయేలు విజయ నరసింహులు ఆ దెప్ప, నాగన్న నల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం మండల కార్యదర్శిని పరామర్శించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అనంతపురంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గుండె శస్త్ర చికిత్స చేయించుకున్న సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్నను సోమవారం సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్ గోపాల్ పరామర్శిం చారు. గుండె కవాటంలో ఏర్పడ్డ అవాంతరాలు తొలగించడానికి శస్త్ర చికిత్స నిర్వహించి స్టంట్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆటో పెద్దన్నను, వారి కుటుంబాన్ని రామ్ గోపాల్ పరామర్శించి, వివరాలు తెలుసుకు న్నారు. ఈ కార్యక్ర మంలో మండల ఆవాజ్ కమిటీ కార్య దర్శి బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాల కోసం దరఖాస్తు చేసుకోండి: జెడ్పిటిసి



అగళి మేజర్ న్యూస్: ప్రభుత్వం మంజూరు చేసే ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్నా ప్రతి ఒక్కరూ ఇంటి నివేషన స్థలం పట్టాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జడ్పీటీసీ ఉమేష్, మండల పార్టీ కన్వీనర్ తిప్పేస్వామి తెలిపారు. ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల సౌకర్యం కల్పించడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మండలవ్యాప్తంగా ఇప్పటివరకు 2802 ఇళ్ల కోసం హౌసింగ్ కార్యాలయం లో దరఖాస్తు చేసుకొన్నారని వారందరూ మండల రెవిన్యూ కార్యాలయం లో ఇంటి పట్టా కోసం సాధ్యమైనంత త్వరగా దరఖాస్తు చేసుకొని ఇంటి పట్టా ను హౌసింగ్ కార్యాలయంలో అధికారులకు ఇవ్వాలని తెలిపారు. త్వరలోనే ఇళ్లు మంజూరు అవుతాయాని తెలిపారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల్లో ఒక్క ఇళ్లు కూడా నిర్మించలేకపోయారని అన్నారు. కూటమి ప్రభుత్వం లో మండలంలో ఇళ్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ఎ ఒక్కరూ ఇళ్లు లేదని చెప్పడానికి అష్కారం లేకుండా ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు, నియోజకవర్గ ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి లు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని తెలిపారు. దీంతో నియోజకవర్గానికి వేలాది సంఖ్యలో కొత్త ఇళ్లు మంజూరు అవుతాయాన్నారు. కావున ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకొన్నా ప్రతి ఒక్కరూ ఇంటి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ప్రతి ఒక్కరూ గుండె ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి : కిమ్స్ సవీర వైద్యులు

## – కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ

**అనంతపురం, మేజర్ న్యూస్ :** వయసుతో సంబంధం లేకుండా గుండె సమస్యలు అధికమవుతున్నాయని అన్నారు కిమ్స్ సవీర సీనియర్ కార్డియాలజిస్ట్ డా. బాల కిషోర్. అంతర్జాతీయ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని క్లాక్ టవర్ వద్ద కిమ్స్ సవీర హాస్పిటల్ ఆధ్వర్యంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డా. సందీప్ ఎం. మాట్లాడుతూ జీవనశైలిలో భాగంగా యువత ఇంటికే పరిమితం అవుతున్నారు. ఫోన్లు, ల్యాప్ టాప్ లు, టీవీల ముందు కూర్చుని కాలక్షేపం చేస్తున్నారని కానీ పార్కులకు వెళ్లడం గానీ వ్యాయామాలు చేయడం లేదన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వయసుతో తేడా లేకుండా పుట్టిన శిశువు నుండి పెద్దవారికి వరకు గుండె సమస్యలు వస్తున్నాయి. కావున ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయడం తమ దినచర్యలో భాగంగా చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్డియాలజిస్టులు డా. ప్రదీప్, డా. స్పందనలు మాట్లాడు తూ ప్రతి సంవత్సరం భారతదేశంలో 30 లక్షల మంది గుండె సమస్యలతో మరణిస్తున్నారని, కావున "నివారణే చికిత్స కంటే ఉత్తమం" అని ఉద్ఘాటించారు. గుండె జబ్బుల నివారణ గుండె



ఆరోగ్యంకోసం వ్యాయామం, మంచి నిద్ర , ఆరోగ్యకరమైన ఆహారం తప్పనిసరి అని తెలిపారు. అనంతరం కిమ్స్ సవీర రిజనల్ సీఓఓ సిద్దా రెడ్డి మాట్లాడుతూ కిమ్స్ సవీర అత్యాధునిక రెండు క్యాత్ ల్యాబ్ లు ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లా వ్యాప్తంగా అతి పెద్ద కార్డియాలజీ బృందం తమ హాస్పిటల్ ఉందన్నారు. అంతర్జాతీయ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వాసుల కోసం ప్రత్యేక గుండె హెల్త్ చెకప్ ప్యాకేజీని తీసుకవచ్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిమ్స్ సవీర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలపై నిర్లక్ష్యం వహించరాదు..

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారంనిర్వహించిన ప్రజా సమస్యలపరిష్కార వేదిక(పి.జి.ఆర్.ఎస్ )కార్యక్రమంలో భాగంగాజిల్లాలోని వివిధ మండలాల నుంచివివిధరకాలసమస్యలతోవచ్చినఅర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అర్జీలను స్వీకరించారు.జిల్లా కలెక్టర్ తో పాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో పాల్గొన్న అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, జిల్లా రెవెన్యూ అధికారి ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మల్లికార్జున, ఆనంద్, రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిఉమామహేశ్వరమ్మ, ఆయాశాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 325 అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండాపరిష్కరించాలని ఆదేశించారు. కింది స్థాయి అధికారుల వద్ద బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లకుండాచూసుకోవాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి అడ్వర్స్ న్యూస్ లకు నిజాయితీగా ఉంటే అడ్వర్స్ పంపించాలని, ఈ యాక్టివిటీ ప్రతిరోజు జరగాలన్నారు. ఆయా శాఖల జిల్లా అధికారులు తపాల్ లను ఈ ఆఫీస్ లో చూడడం మొదలు పెట్టాలన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమం కింద హెల్త్యాంపులనునిర్వహించాలని,ఆయాశాఖల జిల్లా అధికారులు డిపిఓ, జిల్లా పరిషత్సీఈవోలకు ఈ విషయమై సహకారం అందించాలని, ఆయా శాఖలక్షేత్రస్థాయి అధికారులు కూడా ఈకార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ కింద విస్తృతంగా – అవగాహన కార్యక్రమాలు నెల రోజులపాటు చేపట్టాలని, క్యాలెండర్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని, ఇందుకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బందికి తగిన సూచనలు ఆయా శాఖల జిల్లా అధికారులుఅందించాలన్నారు. మండల, గ్రామ స్థాయిలో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,క్షేత్రస్థాయిలో, గ్రామస్థాయిలో ప్రజలకు తెలియజేసేందుకు అధికారులకు అవగాహన ఉండాలని, ప్రతి కార్యాలయంలోనూ జీఎస్టీ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. మొబైల్ యాప్ లో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మానిటర్ వారి పరిధిలో మానిటర్ చేయాలన్నారు.

– ఆయా శాఖల పరిధిలో చేపట్టాల్సిన అన్ని కార్యక్రమాలను షెడ్యూల్ చేసుకోవాలని, అందుకు సంబంధించిన వివరాలను ఫోటోగ్రఫీ ప్రూఫ్ తో మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. హౌస్ హోల్డ్ క్యాంపెయిన్ కి సంబంధించి పోస్టర్స్ రేపటిలోగాసిద్ధంచేయాలన్నారు. పిజిఆర్ఎస్ అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలనిఆదేశించారు. ముఖ్యంగా ఆడిట్ తప్పనిసరిగా చేయించి నివేదికలనుసమర్పించాలన్నారు. చాలా శాఖల్లో పి జిఆర్ఎస్ కుసంబంధించి అర్జీలు పెండింగ్ లో ఉన్నాయని, వాటిని సత్వరమే పరిష్కార మార్గాలు చూపాలని అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రతి మాసంలో ఒకసారి ప్రైమరీ సెక్టార్ మరియు సంక్షేమ శాఖలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తానని కలెక్టర్ తెలిపారు. సమాచార శాఖ కు ప్రతి శాఖద్వారాఅమలవుతున్న పథకాలు అమలుమరియు కార్యక్రమాల నిర్వహణ వివరాలు ప్రతి నెల 25 తేదీ లోగా షెడ్యూల్ పంపాలని ఆదేశించారు. తద్వారాసమాచార శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా ాప్రచారంకల్పించే అవకాశం ఉంటుందని తెలిపారు.

# మడకశిర హంటర్స్ జట్టుపై సోమందేపల్లి క్రికెట్ జట్టు విజయం

మడకశిర మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెస్సార్ జిపిఎస్ జిల్లా లెవెల్ లెదర్ బోర్డ్ టి20 టోర్నమెంట్ లో భాగంగా మహాత్మా గాంధీకప్ మూడవ రోజు మడకశిర జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో మొదటి మ్యాచ్ మడకశిర హంటర్స్ వర్సెస్ సోమందేపల్లి జట్లు తలపడగ మొదటి బ్యాటింగ్ చేసిన జట్టు మడకశిర హంటర్స్ జట్టు 19.0 ఓవర్లలో 152 పరుగులకే ఆలౌట్ కాగా అనంతరం బ్యాటింగ్ చేసిన సోమందేపల్లి జట్టు 16.1 ఓవర్లలో 154 పరుగులు సాధించి మూడు వికెట్లను మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేధించి విజయం సాధించి సెమీ ఫైనల్ కి చేరింది. ఈ మ్యాచ్ లో జై 4 వికెట్లు ప డగొట్టి మ్యాన్ అఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు, ఈ మ్యాచ్ కు న్యాయనిర్ణతలాగా విజయ్, బాషా వహించారు. అభిమన్యు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ నిర్వాహకులు నాగేంద్ర,రిపోర్టర్ వేణు, డీసీపీ రామచంద్ర, సురేష్, కిలిమంజూరో ఈశ్వర్,హేమంత్ కుమార్, నరేంద్ర, పవన్,అభిమన్యు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడాకారులకి భోజన వసతి కల్పించారు.



# కుల గణనపై అక్టోబర్ 4న జిల్లాస్థాయి సదస్సుకు తరలిరండి- సిపిఐ



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** జన గణనలో కుల గణన చేపట్టాలని బీసీ కులాల జనాభా ప్రాతిపదికన ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ప్రకారం సీట్లు కేటాయించాలని అక్టోబర్ 4వ తేదీన రాయల్ ఫంక్షనల్ నందు జరిగే సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సీ. జాఫర్, జిల్లా కార్యదర్శి పి నారాయణస్వామి పిలుపునిచ్చారు. సోమవారం నగరంలోని నీలం రాజశేఖర్ రెడ్డి భవనంలో నిర్వహించిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కొన్ని దశాబ్దాలుగా ఐదు నుండి 15 శాతం మధ్యలో ఉన్న అగ్రకులాల నాయకులు రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారని, కానీ 50 నుంచి 70 శాతం మధ్యలో ఉన్న బీసీ కులాల నాయకులు చిన్నచిన్న పోస్టులకు అగ్రకులాల వారిని అడుక్కున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని మండిపడ్డారు. జనాభా ప్రాతిపదికన బీసీ కులాలకు స్థానిక సంస్థలలో సీట్లు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి వెనుకబడిన కులాల హక్కులను సాధించుకోవడానికి అక్టోబర్ 4న అనంతపురం నగరంలో సదస్సు నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సుకు జిల్లా వ్యాప్తంగా 8 నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో రాజకీయ పార్టీ నాయకులు కుల సంఘాల నాయకులు ప్రజాసంఘాల నాయకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సంజీవప్ప, శ్రీరాములు, కేశవరెడ్డి, రామకృష్ణ, గోపాల్, కత్తి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి మృతి



**అగలి మేజర్ న్యూస్:** మూత్ర విసర్జన చేస్తుండగా కారు ఢీకొట్టడంతో బెంగళూరులోని విక్టోరియా హాస్పిటల్ లో వారం రోజులుగా చికిత్స పొందుతూ సోమవారం సద్దాం హుస్సేన్ (30) మృతి చెందినట్లు అగలీ మాజీ టిడిపి కన్వీనర్ షౌకత్ అలీ ఖాన్ తెలిపారు మండలంలోని ఉల్లేకెర గ్రామం సమీపాన మండే మారమ్మ గుడి దగ్గర హైవే రోడ్డులో తన భార్యాపిల్లలను ద్విచక్ర వాహనం వద్ద వదిలి పొలంలోకి వెళ్లి మూత్ర విసర్జన చేస్తుండగా వసదుర్గా కు చెందిన కారును డ్రైవర్ మంజునాథ్ నాయక్ నిర్లక్ష్యంగా డ్రైవ్ చేయడంతో ఎస్. రాయపురం గ్రామానికి చెందిన ఇస్మాయిల్ కుమారుడు సద్దాం హుస్సేన్ ప్రాణం వదిలాడు ఇస్మాయిల్ సాబ్ కు ఇద్దరు కుమారులు ఉండగా 6 నెలల క్రితం పెద్ద కుమారుడు సైతం గుండెపోటుతో మృతి చెందాడని బంధువులు తెలిపారు.దీంతో ఎస్. రాయపురంలో సద్దాం హుస్సేన్ మృతి చెందాడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడు సద్దాం హుస్సేన్ కు భార్య ఇద్దరు కుమారులు సంతానం కలరు.

# దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం



**పుట్లూరు,మేజర్ న్యూస్:** పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 102 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అసెంబ్లీ కో-కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి, దాతలు ఓబులేసు, రామచంద్రారెడ్డి, సుబ్బయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో గ్రామీణాభివృద్ధి

## పీహెచ్సీకి భూమిపూజచేసిన మంత్రి సవిత
## ఓవైపు వైద్యం మరోవైపు విద్య
## వైసీపీ నాయకులు గాలికూతలు మానుకోండి

**పరిగి మేజర్ న్యూస్ :** మండలంలోని ఊటకూరు గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఆరోగ్యకేంద్రం భవనం లేకపోవడంతో పూర్తిస్థాయిలో వైద్యులు అందుబాటులో ఉన్నా దాదాపు 25వేల మంది ప్రజలు పీహెచ్సీ పరిధిలో ఉన్నారు. వీరికి అద్దె భవనాల్లో మందుల కొరతతో ఇబ్బందులు పడుతుండేవారు. ఈ విషయమై స్థానిక టీడీపీ నాయకులు, వైద్య సిబ్బంది బీసీ సంక్షేమ చేనేత జౌళిశాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్లగా ఆమె స్పందించి సోమవారం ఊటకూరులో 1 కోటి 90 లక్షలతో నూతన పీహెచ్సీ పూజ చేస్తామ న్నారు. రూ.కోటితో సబ్ స్టేషన్ నిర్మా ణం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో విద్యుత్ శాఖమంత్రితో కలిసి దీనిని ప్రారంభించనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి పనులు పూర్తీచేస్తామన్నారు. గాలికూతలు కూసేవారు గ్రామాల్లోకి వెళ్లి చూడండి కొంతమంది వైసీపీ నాయకులు పనిగట్టుకుని గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు లేదంటూ గాలికూతలు కూస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అలాం టివారు స్వయంగా గ్రామాల్లో వెళ్లి కూటమి ప్రభుత్వం



నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనుల్లో భాగంగా మండల వ్యాప్తంగా రూ.5 కోట్లతో 56 సీసీ రోడ్ల పనులు పూర్తిచేశారు. 44 గోకులం షెడ్లు, రూ.50 లక్షలతో బీసీ హాస్టల్ మరమ్మతులు, సీఎం రిలీఫ్ ఫండ్ రూ.25 లక్షలు, రూ.10 లక్షలు అంగనవాడీలో తాగునీటి కోసం, తిరుమలదేవరపల్లి నుంచి విట్టాపల్లి వరకు రూ.కోటితో బీటీ రోడ్డు పనులు పూర్తీచేశాం. తొందరలోనే మండల వ్యాప్త శీ గా శిక్షణ పొందిన 300 మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శ్రీరంగ రాజులపల్లి చిరకాల కోరిక అయిన పరిగి నుంచి శ్రీరంగ రాజులపల్లి వరకు రూ.3.50కోట్లతో రోడ్డు నిర్మా ణానికి త్వరలో భూమి చేస్తున్న అభివృద్ధి పనులు పరిశీలించాలన్నారు. ఇలాంటి గాలికూతలు కూసేవారికి రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించి తమ సత్తా చాటుకుంటామన్నారు. గ్రామంలోని వైసీపీ నాయకులు అభివృద్ధి కోసం ముందుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హసీనాసుల్తానా, ఎంపీడీఓ రెడ్డప్ప, వైద్యులు స్వరూపరెడ్డి, రూబి, కన్వీ నర్ గోవిందరెడ్డి, సర్పంచ్ బాలాజీ, ప్రవీణ్ రెడ్డి, కాపు సేట్ల సంజీవ రాయప్ప కాంట్రాక్టర్ మహేశ్వరరావు, బీజేపీ పరిగి వేణుగోపాల్ రావు, యూజి వెంకటేష్, వడ్డె హనుమయ్య, లోకేష్ ధనాపురం రమేష్ ఊటు కూరు నాగరాజు జనసేన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసిన టిడిపి నాయకులు



**శింగనమల, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన ఆనంద్ ని అనంతపురం జిల్లా టిడిపి పార్టీ అధికార ప్రతినిధి, పంచాయతీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వాహకకార్య దర్శి దేగల కృష్ణమూర్తి, పంచాయతీరాజ్ ఛాంబర్ సభ్యులు ఇస్మాయిల్ ఆజాద్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఉమ్మడి అనంతపురం జిల్లా సర్పంచుల సమస్యల గురించి కలెక్టర్ తో చర్చించడం జరిగింది.

# పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ



**అనంతపురం కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలోని 50 డివిజన్ లో గల పారిశుద్ధ కార్మికులకు సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ట్రేడ్ యూనియన్ జిల్లా కార్యదర్శి బోనాసి అనిల్ కుమార్ గౌడ్, ఈడిగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ శ్యామల అనిల్ దంపతుల ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. దసరా పండుగను పురస్కరించుకొని 50 డివిజన్లోని పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశామన్నారు. ప్రతి కుటుంబం పండగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సామాజిక వేత్త వీకే రంగారెడ్డి, మాజీ సైనికుల సంఘం అధ్యక్షులు షేకన్న, వైసిపి నాయకులు పెన్నోబులేసు, పుల్లారెడ్డి, నరేంద్ర, మహేష్, రఫీ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పాత ఊరులో పారిశుద్ధ్యం మాయం: మొరుగుతున్న మురుగునీరు...

## కలెక్టరేట్కు ఫిర్యాదు

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని పాత ఊరు ప్రాంతంలో పారిశుద్ధ్య లోపం తీవ్రంగా వేధిస్తోంది. ఎటు చూసినా కాలువలపై మురుగునీరు నిలిచి ఉండటం, శానిటైజేషన్ (పారిశుద్ధ్య కార్యక్రమాలు) కనిపించకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పాత ఊరులో చాలా కాలంగా ప్రధాన రహదారులు, వీధుల్లోని డ్రైనేజీ కాలువలపై మురుగు నీరు నిలిచిపోయి, దోమలు, వ్యాధులు పెరిగేందుకు కారణమవుతోంది. వర్షాకాలం సమీపిస్తుండటంతో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. బ్లీచింగ్ చల్లడం, దోమల మందు పిచికారీ వంటి శానిటైజేషన్ పనులు నిలిచిపోయాయని వారు ఆరోపించారు.

ఈ సమస్యపై పలుమార్లు స్థానిక మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంతో, తెలుగుదేశం నాయకులు రూపనగుడి శేఖర్ షౌకత్ ఖాన్ లు జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదు చేశారు. తక్షణమే మురుగునీటి సమస్యను పరిష్కరించి, ఆ ప్రాంతంలో శానిటైజేషన్ పనులను పర్యవేక్షించాలని కలెక్టర్ను కోరారు.



## దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు

కాలువలపై నిలిచిన మురుగు కారణంగా దుర్వాసన భరించలేని విధంగా ఉందని, ప్రజల ఆరోగ్యానికి భంగం వాటిల్లే అవకాశం ఉందని ఫిర్యాదుదారులు పేర్కొన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ ఏ విధంగా స్పందిస్తారో, పారిశుద్ధ్య పనులను అధికారులు ఎప్పుడు ప్రారంభిస్తారో వేచి చూడాలి.

# దసరా నవరాత్రులలో భాగంగా

## గుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక సరస్వతీ పూజ...



**మడకశిర మేజర్ న్యూస్:** దసరా పండుగ సందర్భంగా..నిర్వహిస్తున్న నవరాత్రుల లో భాగంగా సత్య సాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలోగల గుట్ట ఆంజనేయస్వామి ఆలయంలో సోమవారం రోజు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలోని అమ్మవారికి నవరాత్రుల ఆకార అలంకరణలో సరస్వతి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఇందులో భాగంగా గుమ్మగట్ట నరసింహప్ప కుమార్తె కన్యాకుమారి ధను అను దాతలు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్ లు పెన్నులు మరియు విద్యార్థులకు ఉపయోగపడే తదితర వస్తువులు. పంపిణీ చేయడం జరిగినది. తదనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా..ఆలయ నిర్వాహకులు శ్రీరామ సేవా సమితి సభ్యులు. అన్నదానం మరియు విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేసిన దాతలకు ఆంజనేయ స్వామి మరియు అమ్మవారి ఆశీస్సులు వారికి వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు తోడుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలియజేశారు.

# సరస్వతి నమస్తుభ్యం...

## మూలా నక్షత్రం సందర్భంగా చదువుల తల్లి అలంకరణలో దర్శనమిచ్చిన అమ్మవారు

## రేణుక ఎల్లమ్మ.. అకుల్కోట్ కొల్హాపూర్ మహాలక్ష్మి.. అనంతేశ్వరి, నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అనంతపురం నగరంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. 8వ రోజు మూలా నక్షత్రాన్ని పురస్కరించుకుని అమ్మవారి దేవాలయాల్లో అమ్మవారు చదువుల తల్లి సరస్వతి రూపంలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉమా నగర్ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెచ్ ఎల్ సి కెనాల్ అక్కల్కోట్ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు. శారదా నగర్ అనంతేశ్వరి దేవాలయంలో అమ్మవారు చదువుల తల్లిగా దర్శనమిచ్చారు. ఆలయ ఉపాధ్యక్షులు దేవరాజ్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం అందజేశారు. హెచ్ ఎల్ సి కెనాల్ నసనకోట ముత్యాలమ్మ దేవాలయంలో అమ్మవారు చదువుల తల్లిగా దర్శనమిచ్చారు. ఆలయ కమిటీ అధ్యక్షులు శేఖర్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. విద్యార్థిని విద్యార్థులతో సరస్వతి పూజ నిర్వహించి సామూహిక కుంకుమార్చన జరిపించారు. అనంతరం అమ్మవారి ఫోటో, నోట్ బుక్, పెన్నులను దేవాలయం తరపున అందజేశారు.







### సరస్వతీ మాత అలంకరణలో వాసవి మాత

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం పాతూరు కొత్తూరు అమ్మవారి శాలల్లో దేవి శరన్నవరాత్రులు ఘనంగా జరుగుతున్నాయి. 8వ రోజు సోమవారం మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని సరస్వతి మాత అలంకరణలో వాసవి మాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఆయా అమ్మవారి శాలల ఆర్యవైశ్య కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ గావించారు.
























## అనంతపురం అర్బన్ బ్యాంకు ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి వేడుకలు..

### - 8వ రోజు శ్రీ సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారు..

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ జె.ఎల్ మురళీధర్ నేతృత్వం, పాలకవర్గం, సిబ్బంది సహకారాలతో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ఎనిమిదవ రోజు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా నగర డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య భారత ,కమ్యూనిస్టు పార్టీ నగర కార్యదర్శి ఎం.శ్రీరాములు పాల్గొని అమ్మవారి కృపనకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అర్బన్ బ్యాంక్ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పాలకవర్గ సభ్యులు, సిబ్బంది ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో గొప్ప విషయం అని పేదవాని బ్యాంకుగా సామాన్యంగా బ్యాంకుగా తీర్చిదిద్దడంలో అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్ ఎంతో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్లు మాగిశెట్టి చంద్రశేఖర్, వడ్డేమని ,అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు గోల్డ్ బాషా, పి. కృష్ణకుమార్ ,చింతా భాస్కర్ ,రొల్ల భాస్కర్, అనిల్ నాయుడు, పుల్లప్ప, ప్రముఖ వ్యాఖ్యాత యాంకర్ రమేష్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నగర మేయర్ నివాసానికి విచ్చేసిన జాతీయ జమాతే ఉలేమా ఏ హింద్ జాతీయ అధ్యక్షులు మహబూబ్ అసద్ మదని

### - సాదరంగా స్వాగతం పలికిన నగర మేయర్ వసీం సలీం

### - సన్మానించిన మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



అనంతపురం, మేజర్ న్యూస్ : నగరం లోని కొవ్వూరు నగర్ లో నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం నివాసానికి జాతీయ జమాతే ఉలేమా ఏ హింద్ జాతీయ అధ్యక్షులు మహబూబ్ అసద్ మదని సోమవారం రాత్రి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు నగరానికి విచ్చేసిన ఆయనను తన ఆతిథ్యాన్ని స్వీకరించేందుకు తన నివాసానికి రావాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ఆయనను అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తో కలిసి ఘనంగా సన్మానించారు. ఆయన ప్రత్యేక దువ్వ ఆచరించారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ ప్రత్యేకంగా దువా చేశారు. ఈ కార్యక్రమంలో నగరానికి చెందిన ఓలేమాలతో పాటు జమాతే ఉలైమా హింద్ సభ్యులు రాష్ట్ర నాయకులతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఏ కే ఎస్ ఫయాజ్, అనంతపురం జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, వైయస్సార్సీపీ నేతలు శంషుద్దీన్, మహబూబ్ బాషా, మేరాజ్, టిడిపి సీనియర్ నేత తాజ్ పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్‌లో ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

మడకశిర, మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మారుతి నగర్ లో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి కర్ణాటక ప్రాంతం హాసన్ కు చెందిన ఇద్దరు యువకులు బాబా జాన్(35), మనోహర్ భాష (28) సోమవారం వివాహ ముగించుకొని మధ్యాహ్న సమయంలో సరదాగా కాసేపు పట్టణ సమీపంలోని అక్కంపల్లి గ్రామం వద్ద ఉన్న స్విమ్మింగ్ పూల్ వద్దకు తమ తోటి మహిళలతో వెళ్లి ఈత కొడుతూ ఆకస్మికంగా మునిగిపోయి అక్కడికక్కడే మృతి చెందారు. పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది..



# వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

## - హౌసింగ్, ప్రోటోకాల్‌పై వాగ్వివాదం



రాయదుర్గం, మేజర్ న్యూస్: మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధ్యక్షతన సోమవారం జరిగిన మున్సిపల్ సమావేశం వాడివేడిగా జరిగింది. హౌసింగ్ మరియు ప్రోటోకాల్ పై వైఎస్సార్సీపీ కౌన్సిల్ సభ్యులు, టీడీపీ సభ్యుల మధ్య వాగ్వివాదం జరిగింది. ఉదయం 11.45 నిమిషాలకు ప్రారంభమైన మున్సపల్ సమావేశంలో 7 అంశాలతో కూడిన అజెండాలో 4వ అంశం పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న మున్సిపల్ షాపింగ్ రూముల లీజు కాలం 2004 నుండి 2025 వరకు 21 సంవత్సరాలు ముగిసింది. అయితే పాతవారికే 2011 ప్రభుత్వ జీఓ ప్రకారం మరో మూడేళ్లు పొడగించే అంశమై 12వ వార్డు కౌన్సిలర్ బండి అజయ్ అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో ఆ అంశాన్ని వాయిదా వేశారు. మిగిలిన అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. దసరా పండుగను పురస్కరించుకుని వార్డుల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, వీధి లైట్లు లేని చోట వెంటనే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప అధికారులను కోరారు. అనంతరం జీరో అవర్ లో కౌన్సిల్ సభ్యులు పొరాళు గోవిందరాజులు, బండి ఆజయ్, కో ఆప్షన్ సభ్యులు కేవీ శ్రీనివాసులు హౌసింగ్ మరియు ఇంటి స్థలాల యజమానులకు జరుగుతున్న దోపిడీపై ప్రశ్నించారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో రాయదుర్గం పట్టణ పరిసరాల్లో 8 ప్రభుత్వ లే అవుట్లలోను, గత వైఎస్ జగన్ పాలనలో నిరుపేదల ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన జగనన్న లే అవుట్లలో కూటమి ప్రభుత్వం హయాంలో జరుగుతున్న ఆగడాలపై వారు అధికారులను నిలదీశారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రాయదుర్గం లో మాత్రం పునాదులు, బేస్ మెంట్లు, లింటల్ లెవెల్ వరకు నిర్మించి ఆర్థిక కారణాలతో ఆగిపోయిన ఇళ్లపై కన్నేశారు. ఇంటి స్థలం ఇచ్చిన మూడేళ్లలో నిర్మాణాలు చేపట్టకపోతే, ఆ స్థలం ఇతరులకు ఇస్తామని ఇంటి స్థలాల యజమానులకు రెవెన్యూ అధికారుల అండదండలతో నోటీసులు ఇప్పిస్తున్నారు. వారిని భయపెట్టి రూ.30 వేల నుండి రూ.1 లక్ష వరకు వసూళ్లు చేసి, త్వరగా నిర్మించుకోవాలని ఉచిత సలహాలు ఇస్తున్నారు. ఒకవేళ డబ్బులు ఇవ్వకపోతే పునాదులు, బేస్ మెంట్లు వేసుకున్నా, లింటల్ లెవెల్ వరకు నిర్మించుకున్నా, ప్రభుత్వం ద్వారా ఒకటి రెండు బిల్లులు పొంది ఉన్నా కూడా లెక్క చేయకుండా వాటిని జేసీబీలతో నేలమట్టం చేస్తున్నారు. ఇదెక్కడి చోద్యం , దేశంలో ఎక్కడా లేని విధంగా కొత్త దందాకు తెరలేపారని, ఇందులో మున్సిపల్ అధికారుల పాత్ర కూడా ఉందా? లేక హౌసింగ్ అధికారుల పాత్ర కూడా ఉందా? అంటూ వైఎస్సార్సీపీ సభ్యులు అధికారులను నిలదీశారు. అయితే వైఎస్సార్సీపీ నుండి టీడీపీలోకి చేరిన 23వ వార్డు కౌన్సిలర్ పద్మజ, 3వ వార్డు టీడీపీ కౌన్సిలర్ ప్రశాంతి అడుగడుగునా అడ్డు తగిలి, వారే సమాధానం చెప్పడానికి ప్రయత్నించడంతో సమావేశం రసాభసాగా మారింది. మున్సిపల్ చేర్ పర్సన్ కు కూడా సీటు లేకుండా టీడీపీకి చెందిన మాజీ కౌన్సిలర్లు వేదికపై కూర్చోవడం సబబా? అంటూ నిలదీశారు. చివరకు మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ చేర్ పర్సన్ కు సీటు ఇచ్చి, ఆయన బయటకు వెళ్లాల్సిన దుస్థితి ఇక్కడే చూస్తున్నామంటూ దెప్పి పొడిచారు. వార్డుల్లో కూడా కౌన్సిలర్లకు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదన్నారు. ఒకవేళ ఇచ్చినా టీడీపీకి చెందిన వార్డు ఇంచార్జులతో పనులు ప్రారంభించడం ఎంతవరకు సమంజసమన్నారు. అలాంటప్పుడు మమ్మల్ని ఎందుకు పిలవాలని వారు అధికారులను ప్రశ్నించారు. ఈ అంశంపై కూడా కొంతసేపు సభలో గందరగోళం జరిగింది. ఈ అంశంపై మున్సిపల్ చేర్ పర్సన్ కూడా ఘాటుగానే స్పందించారు. ఇకపై అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తానని మున్సిపల్ కమీషనర్ దివాకర్ రెడ్డి హామీ ఇవ్వడంతో వాగ్వివాదం సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చేర్మెన్లు శ్రీనివాస్ యాదవ్, వలిభాష, మున్సిపల్ డీఈ పొరాళు సురేష్ , శానిటరీ ఇన్స్పెక్టర్ రవీంద్ర యాదవ్ తో పాటు ఏఈలు, కౌన్సిల్ , కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

# పొలాల్లో విద్యుత్ లైన్ పనులను అడ్డుకున్న రైతులు

హిందూపురం మేజర్ న్యూస్: - వివాద స్థలంలో బోరు వేయడం ఆపైతమకు తెలియకుండా తమ పొలం మీదుగా విద్యుత్ లైన్ ఏ విధంగా ఏర్పాటు చేస్తారని విద్యుత్ శాఖ అధికారులు పై రైతుల ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన గుడ్డం పల్లె సమీపంలో చోటుచేసుకుంది. వివాద స్థలంలో బోరు వేసిన రైతులు తో కుమ్మక్కైన విద్యుత్ శాఖ అధికారులు తమ అనుమతి లేకుండా తమ పొలంలో విద్యుత్ లైన్ ఏ విధంగా ఏర్పాటు చేస్తారని అధికారులపై మండిపడుతూపనులు ఆపాలని రైతుల నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు,అ శ్వతప్ప అనే రైతులు మాట్లాడుతూ స్వయాన మా పెద్దనాయన స్వర్గీయ వెంకటరమణ ప్ప పేరు మీద 1976లో మలుగురు రెవిన్యూ పొలంలో సర్వే నెంబర్285/2 బి లో 4 ఎకరాల29 ల మెట్ట సాగు భూమి కలదన్నారు. దీనికి సంబంధించి పెదనాయన పేరు మీద పట్టా కూడా ఉందన్నారు. అయితే తమకు తెలియకుండా ఇద్దరి రైతులు పట్టా ధార్ పాస్ పుస్తకాలు, వన్ బి చేసుకున్నారని ఆరోపించారు.మా పెద్దనాయన మృతి చెందడంతో వారసులగా ఆ భూమిపై పోరాటం చేస్తూ కోర్టుకు కూడా వెళ్లడం జరిగిందన్నారు. ఇలా వివాదా స్థలములో బోర్ వేశారని ఆ బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకూడదని విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇదే విధంగా రామచంద్రప్ప వరప్రసాద్. నాగరాజ్. హరిత. పార్వతమ్మ తదితర రైతులు మాట్లాడుతూ శ్రీకంఠాపురం రెవిన్యూ పొలంలో గుడ్డం పల్లె సమీపంలో సర్వే నెంబర్లు6/1 సి లో5 ఎకరాల 14 సెంట్లు సాగు భూమి. సర్వేనెంబర్ 6/2 లో 8 ఎకరాల సాగు భూమి కలదు, సర్వే నెంబర్ 5/2 తో పాటు వివిధ సర్వే నెంబర్లలో సర్వహక్కుల గల దాదాపు 26 ఎకరాలు సాగు భూమి కలదు. ఇప్పటికే తమ అనుమతి తో తమ పొలములో3 విద్యుత్ లైన్లు ఏర్పాటు చేశారు.తిరిగి తమకు తెలియకుండా మరో విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నాడం తో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఏకపక్ష నిర్ణయాలు తీసుకొని వివాద స్థలంలో వేసిన బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడాని కి ప్రయత్నం ఆపై తమకు తెలియకుండా తమ పొలం మీదుగా విద్యుత్ లైన్ ఏర్పాటు చేస్తున్నారని ఇరు వర్గాల రైతులు విద్యుత్ లైన్ పనులను అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. రైతుల నిరసన వ్యక్తం చేయడంతో పనులు ఆపివేశారు. ఈ మేరకు విద్యుత్ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించినట్లు రైతులు తెలిపారు.

# సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు లేపాక్షి దుర్గాదేవి

**పుస్తకాలు, పంపిణీ చేసిన ఆలయ కమిటీ చైర్మన్ రమనందన్..**



లేపాక్షి మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన లేపాక్షి ఆలయంలో సోమవారం నాడు మూలా నక్షత్రం కావడంతో ఆలయ కమిటీ చైర్మన్ రమనందన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో వెలిసిన దుర్గాదేవికి పసుపు, కుంకుమ, పాలు , తేనె, తదితర వాటితో ప్రత్యేక పూజలు వేద పండితులు సునీల్ శర్మ నిర్వహించారు, అదేవిధంగా యధావిధిగా ప్రతిరోజు జరిగే శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సరస్వతి దేవి అలంకారం నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు దుర్గాదేవి ఆశీస్సులు ప్రతి విద్యార్థి పై ఉండాలని సరస్వతి పూజ నిర్వహించినట్లు చైర్మన్ రమానందన్ పేర్కొన్నారు, విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హిందూపురం డిఎస్పి మహేష్, తాహసిల్దార్ సౌజన్య లక్ష్మి, నాయకులు టూరిజం డైరెక్టర్ జయప్ప, ఆనంద్ కుమార్, రామాంజీనమ్మ , మంగేష్, సూర్య ప్రకాష్,అంగడి అంజి , మూర్తి , హెూటల్ బసవరాజు, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు